జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వెల: రూ.3

పేజీలు: 12

RNI No : TELTEL/2008/24799

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 16 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 సంచిక: 172

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL



SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY
Rimmanaguda, Gajwel-Siddipet-502312
Approved by PCI, New Delhi, Affiliated to JNTUH
(Sponsored by Surabhi Educational Society
(Regd: 3819, Estd:1990)

M.PHARMACY CATEGORY-B SEATS
ADMISSION NOTIFICATION FOR 2026-27

Eligible candidates can apply for management seats in person by paying application fee of Rs. 600/- from office. Last date for submission of filled application form is 21/09/2026.

Courses Offered: M.Pharmacy – Pharmacology
Pharmaceutical Analysis
Pharmaceutics

Contact Nos: 8179054347, 9246918821, www.sdrcpedu.org


## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు..

777 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను చవిచూశాయి. ముడిచమురు ధరలు పెరగడంతో మదుపర్లలో ఆందోళన పెరిగింది. దీంతో మెటల్, రియల్టీ, కెమికల్ షేర్లలో భారీగా అమ్మకాలు మిగతా 2లో..

## 40 ఎకరాలూ శాంతా శ్రీరామ్ సంస్థదే

సుప్రీంలో హైడ్రా, ప్రభుత్వానికి చుక్కెదురు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. హైదరాబాద్‌లోని 40 ఎకరాల భూమి శాంతా శ్రీరామ్ సంస్థకే చెందుతుందని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్‌కు వ్యతిరేకంగా తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌ను ఈ మేరకు మిగతా 2లో..

# నిరుపేదలకు గుడ్‌న్యూస్

తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ కానుక

## అదనంగా 5 లక్షల ఇళ్లు మంజూరు

- ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్ల కేటాయింపు
- తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయింపు
- పీఎం ఆవాస్ యోజన కింద మంజూరు



**ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు భారీగా ఇళ్లను కేటాయించింది. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ స్థాయిలో ఇళ్ల కేటాయింపు జరగడం ఇదే తొలిసారని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రధాని మోదీ , కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా పేదలకు రెండు కోట్ల ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకోగా ఇందులో ఐదు లక్షల ఇళ్ళను తెలుగు రాష్ట్రాలకు కేటాయించింది.**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ చెప్పింది. పీఎం ఆవాస్ యోజన పథకం కింద రెండు రాష్ట్రాలకు కలిపి మొత్తం 5 లక్షల ఇళ్లను కేటాయించినట్లు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్లు, తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించింది. 2024లో కొత్త ప్రభుత్వాలు ఏర్పాటైన తర్వాత, సాధారణ కేటాయింపులకు అదనంగా మరిన్ని ఇళ్లను కేంద్రం మంజూరు చేసిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఏపీకి అదనంగా 2.25 లక్షల ఇళ్లు కేటాయించగా, తెలంగాణకు అదనంగా 1.25 లక్షల ఇళ్లు మంజూరవుతున్నాయి. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి రాజకీయ వివక్ష ఉండదని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ పారదర్శకంగా ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే పేద కుటుంబాలకు ఇది ఎంతో మేలు చేస్తుందని మిగతా 2లో..



# నగర పునర్నిర్మాణంలో భాగస్వాములు కండి



- 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం
- 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తాం
- మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టుతో మహర్దశ
- పరివాహక ప్రాంతంలో భవనాలు నిర్మిస్తాం
- భవనాల పునరుద్ధరణకు సహకరించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-5తో సీఎం సమావేశం
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 15: తెలంగాణ చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5 తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాష్ట్రంలో చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టులో ఆగాఖాన్ ఫౌండేషన్ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా ఆయనతో విస్తృతంగా చర్చించారు. డిసెంబర్‌లో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ గ్లోబల్ సమిట్'కు హాజరు కావాల్సిందిగా ప్రిన్స్ రహీమ్‌ను ఆహ్వానించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యా, పర్యాటకం, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్- 5 హైదరాబాద్ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు రేవంత్ రెడ్డి. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి గుర్తుచేశారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తెలంగాణ వారసత్వ సంపద పరిరక్షణలో ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని, ఈ ఫౌండేషన్ సహకారంతో ఇటీవల శాసనమండలి భవనం, కుతుబ్ షాహీ టూంబ్స్‌ను మిగతా 12లో..

## సెమీకండక్టర్ రంగంలో సరికొత్త శకం

- ఈ రంగంలో సుమారు ఏడు రెట్లు వృద్ధి
- దేశవ్యాప్తంగా చిప్ డిజైనింగ్‌లో విప్లవం
- ఢిల్లీలో సెమికాన్ ఇండియా 2026 సదస్సు
- ప్రారంభించనున్న ప్రధానమంత్రి మోదీ




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): గత దశాబ్ద కాలంలో భారత్ సాధించిన ఎలక్ట్రానిక్స్ తయారీ పురోగతి ఇప్పుడు సెమీకండక్టర్ల రంగానికి బలమైన పునాదిగా మారిందనే చెప్పాలి. ఎందుకంటే 2014-15లో రూ. 1.9 లక్షల కోట్లుగా ఉన్న ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి, 2025-26 నాటికి రూ. 13.11 లక్షల కోట్లకు చేరాయి అంటే దశాబ్ద కాలంలో ఈ రంగంలో సుమారు ఏడు రెట్లు వృద్ధి సాధించాం. అలాగే మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలోనూ భారత్ దూసుకుపోతుంది. పదేళ్లక్రితం రూ. 18,000 కోట్లగా ఉన్న ఉత్పత్తులు మిగతా 2లో..

## రాష్ట్ర ఇన్‌చార్జ్ రేసులో అశోక్ గెహ్లాట్!

మీనాక్షి స్థానంలో సీనియర్ నేతకు అవకాశం..?

తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిమాణం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇంఛార్జ్ రాబోతున్నారా..? మీనాక్షి స్థానంలో మరో సీనియర్ నేతను ఇంఛార్జ్‌గా అధిష్ఠానం నియమించనుందా..? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం వినిపిస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మార్పుపై పార్టీలో చర్చ మొదలైంది. ప్రస్తుత ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సుమారు పది నెలల పాటు విదేశాలకు వెళ్లి ఉన్నత విద్య మిగతా 2లో..

## తెలంగాణ మరో బంగ్లాదేశ్ కాబోతోంది..

- కాంగ్రెస్‌లో సీఎం పదవి కోసం పోటీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి
- ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారు
- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ పాలన, కాంగ్రెస్-బీఆర్ఎస్ రాజకీయాలపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లో సీఎం పదవి కోసం పోటీ మొదలైందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇలాగే కొనసాగితే తెలంగాణ శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ తరహాలో మారే ప్రమాదం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత మిగతా 12లో..

## హైదరాబాద్‌లో కొత్త బస్ టెర్మినళ్లు

- ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు
- నగర శివార్లలోని టెర్మినల్స్ వరకే బస్సులు
- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి నలువైపులా ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు వైపు నుంచి హైదరాబాద్‌లోకి వచ్చే దూరప్రాంత, అంతర్ జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగరంలోని అంతర్గత ప్రాంతాల్లోకి రాకుండా ఆయా దిశల్లో మిగతా 12లో..

## రేవంత్ పాలనతో రౌడీ రాజ్యం

- నా పీఆర్ఓ, పీఏపై గూండాలు దాడి
- 15 మంది గూండాలు దాడి చేశారు
- ముసుగులు ధరించిన వ్యక్తులు దాడి
- సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వాస్తవం కాదన్న సైఫాబాద్ పోలీసులు



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది మిగతా 12లో..

## ఆళ్ల నాని హఠాన్మరణం

గుండెపోటుతో నాని మృతి

రాజకీయ నేతలు సంతాపం



అమరావతి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విశాఖలోని తన నివాసంలో ఆయనకు మిగతా 2లో..

## 2 వేలు దాటిన లావాదేవీలపై ఛార్జీలు

- ఆపై యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం వడ్డన
- పెంచిన చార్జీలు వ్యాపారులకే వర్తింపు
- వినియోగదారులకు ప్రస్తుత ఛార్జీలే..
- అక్టోబర్ 15 నుండి అమల్లోకి నిబంధనలు
- కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఏటికేడాది పెరుగుతున్న యూపీఐ చెల్లింపుల వల్ల వీసా, మాస్టర్ కార్డ్ వంటి అమెరికా ఉత్పత్తులకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో 2 వేలకు పైగా విలువైన మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రజల్లోకి వెళ్లేందుకు బీజేపీ బిగ్ ప్లాన్

దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి 25 ఏళ్లు కావస్తున్నది. అటు బీజేపీ నాయకుడిగా ఇటు గుజరాత్ ముఖ్యమంత్రిగా వాటికి మించి దేశ ప్రధానిగా తను చేసిన సేవలు అమోఘం. పార్టీని నడిపించడంలోనూ పార్టీని అధికారంలోకి తీసుకురావడం లోనూ తను చేసిన కృషి మరెవ్వరోఒ చేయలేనిది. గుజరాత్ మోడల్ తో ముందుకు వచ్చి ఏకాధిపత్యంతో పార్టీని ముందుకు నడిపించడంలో తనకు సాటి ఎవరూ లేరని నిరూపించుకున్నాడు. అయితే తను చేసిన సేవలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు బీజేపీ ఆధ్వర్యంలో "సేవా సంకల్ప్ అభియాన్ - జన్ సేవా హీ ప్రభు సేవా" పేరిట దేశవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమైంది. గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని బీజేపీ ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకు వెళ్లేందుకు బిగ్ ప్లాన్ చేసింది. అందులో భాగంగా సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు దేశవ్యాప్తంగా 'ఆశీర్వాద దీపం' పేరిట మోదీ నిండు నూరేళ్లు ప్రజా సేవలో తరలించాలని భగవంతుడిని వేడుకుంటూ దీపాలను వెలిగించనుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులంతా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. అదే రోజు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 17న పగటిపూట దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తారు. అట్లాగే "సేవ-అంకితభావం-25 సంవత్సరాలు", "వికసిత భారతదేశం" అనే అంశాలపై సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 7 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిత్రలేఖనం, ప్రసంగ పోటీలు నిర్వహించ నున్నారు. . ప్రధాని మోదీజీ 25 ఏళ్ల ప్రజాసేవను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామాల్లో వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించేందుకు సిద్ధమైంది. అదేవిధంగా "ఆంగన్ మిలన్ సేవ" పేరుతో సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానించనున్నారు. మోదీ పాలనలో ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులపై లబ్ధిదారుల అభిప్రాయాలను రీల్స్, వీడియోలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసేందుకు అన్నివిదాలా రెడీ అయింది. 'సేవా జ్యోతి కలశ యాత్ర - వికసిత భారతదేశ సంకల్పం" పేరుతో మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అక్టోబర్ 7న గ్రామాలు, ప్రాంతాల్లో యాత్రలు నిర్వహిస్తారు. 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణం కోసం ప్రజలను ఏకం చేయాలని, వడ్నాగర్ నుండివారణాసి, వారణాసి నుండి వడ్నాగర్ పేరిట పవిత్ర నదుల జలంతో వడ్నాగర్ లోని హటకేశ్వర్ మహాదేవ్ ఆలయంలో, వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో జలాభిషేకం చేస్తారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు ప్రజల భాగస్వామ్యంతో ఏదైనా ఒక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. "సేవా సేతు అభియాన్" పేరుతో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు అసెంబ్లీ, మండలస్థాయిలో ప్రత్యేకశిబిరాలు నిర్వహించి కేంద్ర సంక్షేమపథకాల ప్రయోజనాలను, ప్రజలకు ఒకేచోట నేరుగా అందించేలా చేయాలి. దీంతోపాటు ప్రజా సంక్షేమపథకాలు, జాతీయ చిహ్నాలు, అభివృద్ధి చెందిన భారతదేశ సందేశాన్ని రంగోలిరూపంలో ప్రదర్శించనున్నారు. సేవా ఫస్ట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ పేరిట యువ ఆవిష్కర్తలను ఒకేచోట చేర్చి కొత్త ఆలోచనలకు, పరిష్కార మార్గాలను కనుగొనేలా కార్యక్రమం నిర్వహించనున్నారు. సుపరిపాలన- సేవా సంవాద్ పేరుతో ప్రధాన నగరాల్లో అక్టోబర్ లో సర్పంచులను, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులతో కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విస్తృత కార్యక్రమాల్లో ప్రజలు, కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయనలోని మానవీయ కోణాన్ని, సున్నితత్వాన్ని ఆవిష్కరించే 'మోదీ కథ' అనే పుస్తకం సెప్టెంబర్ 17న విడుదల కానుంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్‌లో జరిగే ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రముఖ జర్నలిస్ట్, రచయిత హరీశ్ చంద్ర బర్నవాల్ ఈ పుస్తకాన్ని రచించారు. గత 25 ఏళ్లలో ప్రధాని మోదీ జీవితంలోని వివిధ ఘటనల ఆధారంగా, ఆయనలోని కరుణ, ఆప్యాయత, సున్నితత్వాన్ని తెలిపే 10 వాస్తవ గాథల సమాహారంగా ఈ పుస్తకాన్ని రూపొందించారు. వాస్తవాలు మెదడును సంతృప్తిపరిస్తే, కథలు నేరుగా హృదయంతో మాట్లాడతాయనే రీతిలో, సరళమైన భాషలో, భావోద్వేగ కథన శైలిలో రచయిత ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దినట్లు ప్రచురణకర్తలు తెలిపారు. 1990లో జరిగిన ఓ రైలు ప్రయాణంలో యువ నాయకుడిగా ఉన్న మోదీ ప్రవర్తన, ఇద్దరు మహిళా ప్రయాణికులకు రాజకీయ నాయకులపై ఉన్న ప్రతికూల అభిప్రాయాన్ని ఎలా మార్చిందో ఈ పుస్తకంలో వివరించారు. అలాగే, నేపాల్‌కు చెందిన జీత్ బహదూర్ అనే బాలుడిని సాధారణ కార్యకర్తగా చేరదీసి, ప్రధాని అయ్యాక కూడా అతడిని మర్చిపోకుండా ఆలింగనం చేసుకున్న సందర్భాన్ని కూడా పొందుపరిచారు. దృష్టిలోపం ఉన్న పింకల్ అనే విద్యార్థిని పట్ల చూపిన సున్నితత్వం, కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులకు ఎలా దారితీసిందో కూడా ఇందులో ప్రస్తావించారు. ఆగ్రాకు చెందిన అమాయకురాలు తైబా ప్రాణాలను కాపాడటానికి తక్షణ సహాయం అందించడం, కర్ణాటకలోని హుబ్బళ్లికి చెందిన కార్మికుడు చంద్రకాంత్ వంటి ఎందరో సామాన్యుల సుఖదుఃఖాల్లో పాలుపంచుకున్న తీరును కూడా ఈ పుస్తకం వివరిస్తుంది. "విధానాలు, దస్త్రాలే పాలన కాదు.. సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తి హృదయ స్పందనను అర్థం చేసుకోవడమే నిజమైన పాలన" అనే సందేశాన్ని ఈ కథల ద్వారా తెలియజేయడమే పుస్తక లక్ష్యమని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాని మోదీపై హరీశ్ బర్నవాల్ రాసిన ఐదో పుస్తకం ఇది. ప్రభాత్ ప్రకాశన్ దీనిని ప్రచురించింది. ప్రతి కథ చివరన, వాస్తవాలను నిర్ధారించే మూలాలను (సోర్సెస్) రచయిత పేర్కొనడం ఈ పుస్తకం ప్రత్యేకత. బర్నవాల్ గతంలో 'మోదీ సూత్ర', 'మోదీ నీతి', 'లార్డ్ ఆఫ్ రికార్డ్స్' వంటి పుస్తకాలను రాశారు. కేంద్ర ప్రభుత్వంచే ప్రతిష్ఠాత్మక 'భరతేందు హరిశ్చంద్ర' అవార్డును కూడా అందుకున్నారు. ఏది ఏమైనా ఈ రకంగా ప్రజలకు దగ్గరయ్యేందుకు కమలదళం సరికొత్త ప్లాన్ తో ముందుకు సాగుతుంది. వచ్చే ఎన్నికలనాటికి రాష్ట్రంలో బలపడేందుకు ఇప్పటినుండే సన్నద్ధమౌతుంది.

## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు..

మొదటిపేజీ తరువాయి..

జరిగాయి. చివరి గంటలో ఒత్తిడి మరింత పెరగడంతో సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 777.94 పాయింట్లు పడిపోయి 74,003.82 వద్ద ముగిసింది. నిఫ్టీ 279.50 పాయింట్లు కోల్పోయి 23,118.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కీలకమైన 23,300 స్థాయిని కోల్పోయింది. ఇప్పుడు 23,000 స్థాయిపై మదుపర్ల దృష్టి నెలకొంది. ఈ స్థాయి కూడా కోల్పోతే నిఫ్టీ 22,800 వరకు పడిపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ పుంజుకుంటే 23,300-23,500 మధ్య నిరోధం ఎదురుకావచ్చని అంచనా వేస్తున్నారు. భారీ షేర్లలో భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్), శ్రీరామ్ ఫైనాన్స్, ఇండిగో ఎక్కువగా నష్టపోయాయి. విస్తృత మార్కెట్‌లోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. మిడ్‌క్యాప్ సూచీ 2.12 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 2.43 శాతం పడిపోయాయి. రంగాల వారీగా రియల్టీ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ రియల్టీ సూచీ 4 శాతం క్షీణించింది. కెమికల్ షేర్లు కూడా భారీగా పడిపోయాయి. అయితే ఐటీ షేర్లు మాత్రం మార్కెట్ ధోరణికి భిన్నంగా రాణించాయి. నిఫ్టీ ఐటీ సూచీ దాదాపు 2 శాతం లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ కూడా 56,000 స్థాయికి దిగువకు వచ్చింది. తదుపరి కీలక మద్దతు 55,500 వద్ద ఉండొచ్చని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

## 40 ఎకరాలూ శాంతా శ్రీరామ్ సంస్థదే

మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టు తీర్పును సకాలంలో సవాలు చేయలేదన్న సుప్రీంకోర్టు తగిన సమయంలో దాఖలు చేయకపోవడంతో విచారణకు తీసుకోలేమని స్పష్టం చేసింది. దీంతో జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. సికింద్రాబాద్ ప్రాంతంలో వివాదాస్పద భూమి ప్రైవేటు(శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్) వారికి చెందినదే అని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కేవియట్ దాఖలు చేసింది. ఈ భూమి వ్యవహారంలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కేసు నమోదైన సంగతి తెలిసిందే. లోతుకుంటలో 40 ఎకరాల భూవివాదంలో రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. కాలపరిమితి ముగియడంతో సాంకేతిక కారణాలతో సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసిందని పేర్కొన్న రంగనాథ్ సుప్రీంకోర్టు ఆదేశాలతో అన్ని భాగస్వామ్య వర్గాలు, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# నిరుపేదలకు గుడ్‌న్యూస్

మొదటిపేజీ తరువాయి..

ఆయన పేర్కొన్నారు. 2019-2024 మధ్య ఏపీకి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 1.78 లక్షల ఇళ్లు కేటాయించారు. వీటిలో సుమారు 42 వేల ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తి అయ్యాయని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణం వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉందన్నారు. ఇప్పుడు కొత్తగా మంజూరైన ఇళ్లతో పాటు గతంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని కూడా వేగంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే 2, 3 సంవత్సరాల్లో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పీఎం ఆవాస్ యోజన కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.1.20 లక్షల ఆర్థిక సాయం చేస్తుందని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. ఇతర పథకాల ద్వారా వచ్చే అదనపు ప్రయోజనాలను కలుపుకుంటే లబ్ధిదారులకు మొత్తంగా రూ.1.70 లక్షల నుంచి రూ.1.80 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుంది. స్వచ్ఛ భారత్ అభియాన్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు కేటాయిస్తామన్నారు. దీంతో పేద కుటుంబాలకు ఇల్లు నిర్మించుకోవడంలో ఆర్థికంగా ఉపయోగపడుతుందన్నారు. పీఎం ఆవాస్ యోజన మరింత మంది పేదలకు అందేలా చేసేందుకు అర్హత నిబంధనల్లో కొన్ని మార్పులు చేసినట్లు కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. కుటుంబ నెలసరి ఆదాయ పరిమితిని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచినట్లు చెప్పారు. ఇంట్లో బైక్, ఫ్రిజ్ వంటి సాధారణ వస్తువులు ఉన్నంత మాత్రాన పథకానికి అనర్హులుగా పరిగణించమని వివరించారు. ఈ మార్పులతో అర్హులైన పేద కుటుంబాలు పీఎం ఆవాస్ యోజన పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.1.20 లక్షల ప్రాథమిక ఆర్థిక సాయం అందుతుందని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. ఇతర పథకాల ద్వారా లభించే అదనపు ప్రయోజనాలను కలుపుకుంటే లబ్ధిదారులకు మొత్తం సాయం సుమారు రూ.1.70 లక్షల నుంచి రూ.1.80 లక్షల వరకు చేరుతుందని వివరించారు. అలాగే స్వచ్ఛ భారత్ అభియాన్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి అదనంగా రూ.12 వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. దీంతో పేద కుటుంబాలకు ఇల్లు నిర్మించుకోవడంలో మరింత ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రయోజనాలు మరింత మంది పేదలకు అందేలా కేంద్ర ప్రభుత్వం అర్హత నిబంధనల్లో కొన్ని మార్పులు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కుటుంబ నెలసరి ఆదాయ పరిమితిని గతంలో ఉన్న రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచినట్లు చెప్పారు. అంతేకాకుండా ఇంట్లో బైక్, ఫ్రిజ్ వంటి సాధారణ వస్తువులు ఉన్నంత మాత్రాన పథకానికి అనర్హులుగా పరిగణించకుండా నిబంధనలను సవరించినట్లు వివరించారు. ఈ మార్పులతో మరింత మంది అర్హులైన పేద కుటుంబాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పరిధిలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఆవాస్ ప్లస్ యాప్‌ను ఉపయోగిస్తున్నట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. జియో ట్యాగింగ్ ద్వారా లబ్ధిదారుల వివరాలను నమోదు చేయడంతో పాటు.. ప్రజల సౌకర్యం కోసం సెల్ఫ్ సర్వే సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలకు తావు ఉండదని.. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇళ్లు కేటాయించేలా ప్రక్రియ కొనసాగుతుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణలో గతంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల కేటాయింపులు జరగలేదని కేంద్రమంత్రి పెమ్మసాని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఇళ్ల కేటాయింపుపై కేంద్రాన్ని పలుమార్లు కోరారని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు తాజాగా 2 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో తెలుగు రాష్ట్రాల్లోని పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం చేసుకునే అవకాశం ఏర్పడనుంది.

## సెమీకండక్టర్ రంగంలో సరికొత్త శకం

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు 6.27 లక్షల కోట్లకు చేరాయి. అంటే మొబైల్ తయారీలో 33 రెట్లు వృద్ధిని సాధించారు. అలాగే ఎగుమతులు రేఊ.1,500 కోట్ల నుంచి ఏకంగా రూ.2.59 లక్షల కోట్లకు చేరాము అంటే దాదాపు 165 రెట్లు పెరుగుదల అని చెప్పవచ్చు. ఇప్పుడు మన దేశవ్యాప్తంగా వాడుతున్న మొబైల్స్‌లో 99.2 శాతం ఫోన్‌లు స్థానికంగా తయారవుతున్నవే కావడం గమనార్హం. దీంతో ఇప్పుడు భారత్ భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా ఎదిగింది. ఈ రంగం ప్రారంభంలో సెమికాన్ 1.0 కి ప్రభుత్వం రూ. 76,000 కోట్లు కేటాయించగా, జూలై 2026లో ఆమోదం పొందిన సెమికాన్ 2.0 కు మరో రూ.1.27 లక్షల కోట్లను ప్రభుత్వం సమకూర్చింది. ఇందులో ఆరు రాష్ట్రాల్లో రూ.1.64 లక్షల కోట్లకు పైగా విలువైన 12 ప్రాజెక్టులు ఇప్పటికే ఆమోదం పొందగా.. ఇందులో ఫ్యాబ్రికేషన్ ప్లాంట్లు, అధునాతన ప్యాకేజింగ్ , డిస్‌ప్లే యూనిట్లు ఉన్నాయి. వీటిలో మూడు ప్లాంట్లలో ఇప్పటికే వాణిజ్య ఉత్పత్తులు కూడా మొదలయ్యాయి. ప్రస్తుతం ఈ దశాబ్దంలో 85,000 మంది నైపుణ్యం కలిగిన ఇంజనీర్లను తయారు చేయడమే లక్ష్యంగా చిప్స్ టు స్టార్టప్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. 500కి పైగా విద్యా సంస్థలు, నేతృత్వంలోని అంతర్జాతీయ కూటమిలో ఇటీవలే భారత్ అధికారికంగా చేరింది. దీని వల్ల కీలక ఖనిజాలు, ఆధునిక ఏఐ సిస్టమ్స్, సరఫరా గొలుసులపై ఏ ఒక్క దేశపు గుత్తాధిపత్యం లేకుండా ప్రజాస్వామ్య దేశాల భాగస్వామ్యాన్ని భారత్ ప్రోత్సహిస్తోంది. ఇక ప్రస్తుతం




స్టార్టప్‌లకు చెందిన లక్ష మందికి పైగా ఇంజనీర్లకు అత్యాధునిక డిజైన్ టూల్స్ అందుబాటులోకి వచ్చాయి. ఏప్రిల్ 2026 నాటికి 75 సంస్థలు 211 చిప్ డిజైన్లను టేప్-అవుట్ దశకు చేర్చగా, అందులో 7 అధునాతన 12ఎన్ఎం వరకు చిప్స్ విజయవంతంగా తయారయ్యాయి. గ్లోబల్ సెమీకండక్టర్ సప్లై చైన్‌ను సురక్షితం చేసేందుకు అమెరికా యశోభూమిలో 15,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జరుగుతున్న ఈ సదస్సులో 600కు పైగా ఎగ్జిబిటర్లు, 300 విదేశీ కంపెనీలు, 6 దేశాల పెవిలియన్లు, 12 రాష్ట్రాల పెవిలియన్లు కొలువుదీరాయి. స్టార్టప్‌లు, విద్యార్థుల హ్యాకథాన్‌లు, మహిళా పారిశ్రామికవేత్తల ఫోరమ్‌లతో ఈ వేదిక ప్రపంచ సెమీకండక్టర్ చిత్రపటంలో భారత్ ముద్రను చాటిచెప్పనుంది.

## 2 వేలు దాటిన లావాదేవీలపై ఛార్జీలు

మొదటిపేజీ తరువాయి..

యూపీఐ చెల్లింపులకు ఛార్జీలను వర్తింపచేయాలని నిర్ణయించింది. అయితే 2 వేలు దాటిన లావాదేవీలపై ఛార్జీలు విధించాలన్న నిర్ణయంపై విపక్షాలతో పాటు సాధారణ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో కేంద్రం ఇవాళ మరో కీలక ప్రకటన చేసింది. 2 వేలు దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలు విధిస్తామని, అయితే ఈ ఛార్జీల్ని వినియోగదారులు చెల్లించాల్సిన అవసరం లేదని, వ్యాపారులే చెల్లిస్తారని కూడా కేంద్రం వెల్లడించింది. వినియోగదారులకు ప్రస్తుతం ఉన్న విధంగానే యూపీఐ సేవలు ఉచితంగానే అందుబాటులో ఉంటాయని 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' స్పష్టం చేసింది. సవరించిన యూపీఐ మర్చంట్ డిస్కౌంట్ రేట్ (విధానం అక్టోబర్ 15 నుండి అమల్లోకి రానుందని కూడా ప్రకటించింది. కేంద్రం వాదన ఎలా ఉన్నా.. యూపీఐ చెల్లింపులు చేసేటప్పుడు అవి 2 వేలు మించితే వ్యాపారులపై భారం పడినా, వారు తిరిగి వినియోగదారులపైనే దాన్ని మోపుతారు. ఇదే అంశాన్ని విపక్షాలు పదే పదే ప్రస్తావిస్తున్నా కేంద్రం మాత్రం నేరుగా భారం పడటం లేదని వాదిస్తోంది. ఇప్పుడు నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఎన్సీపీఐ కూడా వినియోగదారులపై ఎలాంటి భారం పడదని చెబుతోంది. కానీ వ్యాపారులు తమపై పడే చిన్న భారాన్ని కూడా వినియోగదారులపై బదిలీ చేయడం మొదలుపెడితే యూపీఐ లావాదేవీలు నెమ్మదించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




## రాష్ట్ర ఇన్‌చార్జ్ రేసులో అశోక్ గెహ్లాట్!

మొదటిపేజీ తరువాయి..

అభ్యసించేందుకు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో కొత్త ఇంఛార్జ్‌ను నియమించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ పదవికి రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గెహ్లాట్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు ముకుల్ వాస్నిక్, శక్తిసింహ్ గోహిల్ పేర్లను కూడా అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే కొత్త ఇంచార్జ్ ఎంపికపై తుది నిర్ణయం ఇంకా వెలువడలేదు. పార్టీ రాష్ట్ర వ్యవహారాలను సమన్వయం చేయడంతో పాటు సంస్థాగతంగా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే బాధ్యతలను కొత్త ఇంచార్జ్‌కు అప్పగించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నటరాజన్ దీర్ఘకాలిక సెలవు తీసుకుంటే తెలంగాణకు తాత్కాలికంగా లేదా కొత్తగా పూర్తిస్థాయి ఇంచార్జ్‌ను నియమించే అంశాన్ని అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞుడైన అశోక్ గెహ్లాట్ పేరు తెరపైకి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన గెహ్లాట్‌కు పార్టీ సంస్థాగత వ్యవహారాలు, ఎన్నికల నిర్వహణలో విస్తృత అనుభవం ఉంది. మరోవైపు ముకుల్ వాస్నిక్, శక్తిసింహ్ గోహిల్ కూడా సీనియర్ నాయకులుగా ఉన్నందున తుది ఎంపికపై ఆసక్తి నెలకొంది. అధిష్ఠానం నిర్ణయం తర్వాతే తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇంఛార్జ్‌పై స్పష్టత రానుంది. ఇక మీనాక్షి నటరాజన్ 2025 ఫిబ్రవరి 14న తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఈ బాధ్యతలు నిర్వహించిన దీపాదాస్ మున్షీ స్థానంలో ఆమెను నియమించారు. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ పరిణామాలతో అప్పటికే పరిచయం ఉన్న నటరాజన్.. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ తరఫున ఏఐసీసీ పరిశీలకురాలిగానూ పనిచేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల వ్యూహం, పార్టీ సంస్థాగత వ్యవహారాలపై ఆమెకు ముందుగానే అనుభవం ఉండటం.. రాష్ట్ర ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడానికి దోహదపడింది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధి నాయకత్వంతో ఆమెకు సన్నిహిత సంబంధాలు ఉండటంతో రాష్ట్ర వ్యవహారాలను ఎప్పటికప్పుడు చక్కబెట్టారని నేతలు చెబుతుంటారు. మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్‌లోని మందసౌర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2009లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఆమె 30 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అనంతరం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ వ్యవహారాల్లోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో సన్నిహితంగా పనిచేసిన నేతగా ఆమెకు పార్టీలో గుర్తింపు ఉంది. ఇటీవల మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు వెళ్లేందుకు ఆమె ప్రయత్నించగా..తృటిలో అవకాశాన్ని చేజార్చుకున్నారు. మీనాక్షి దాఖలు చేసిన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురికావడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఆమె సమర్పించిన అఫిడవిట్‌లో తెలంగాణకు చెందిన ఒక కేసు వివరాలను దాచారన్న ఆరోపణలతో రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్‌ను రద్దు చేశారు. దీంతో బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తూ.. ఇది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని.. బీజేపీ సీటు చోరీ చేసిందని ఆరోపించింది. ఈ విషయంపై ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ.. న్యాయస్థానం జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తూ పిటిషన్‌ను కొట్టేసింది.

## ఆళ్ల నాని హఠాన్మరణం

మొదటిపేజీ తరువాయి..



అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు విడిచారు. ఆయన ఆకస్మిక మృతి వార్త ఏలూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలను, పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆళ్ల నాని వయసు 56 సంవత్సరాలు. 1969లో ఏలూరులోని శనివారపుపేటలో జన్మించారు. ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజీలో ఇంటర్మీడియట్, ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీకామ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆళ్ల నాని, 2004లో తొలిసారిగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2009లో కూడా కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2013లో కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి వైసీపీలో చేరారు. 2017లో వైసీపీ తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం డిప్యూటీ సీఎంగా.. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. గత ఎన్నికల తర్వాత వైసీపీని వీడిన ఆయన 2025 ఏప్రిల్ లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆళ్ల నాని మృతి పట్ల ఏపీకి చెందిన రాజకీయ నేతలు సంతాపం ప్రకటిస్తున్నారు. ఏలూరులో ఆయన భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

## హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవు

**రేవంత్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవు**
**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడి**

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. "పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే



చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.

**పేరు మార్పు ప్రకటన**

**షేక్ అబ్దుల్ ఖయ్యూం S/o అబ్బాస్ అలీ (పాత పేరు)** R/o సంజయ్ నగర్ అదిలాబాద్, తెలంగాణ గల పేరుని **అబ్దుల్ ఖయ్యూం S/o అబ్బాస్ అలీ (కొత్త పేరు)** ఇంటి నెంబర్ 4-6-108/29 సంజయ్ నగర్, ఆదిలాబాద్, తెలంగాణ గా మార్చబడింది.

**SHAIK ABDUL QHAYUM S/O ABBAS ALI** (Old Name) R/o Sanjay Nagar, Adilabad, Telangana have changed my name as **ABDUL QAYYUM S/o ABBAS ALI (New Name)** R/o H.No. 4-6-108/29, Sanjay Nagar, Dist: Adilabad, Telangana (New).

## మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

**– ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**







**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పిలుపునిచ్చారు. మట్టి వినాయకుల వినియోగంతో పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాసవి మెడికల్ ఒ జనరల్ స్టోర్స్ వద్ద వాసవి క్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాల్గొని భక్తులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్ వద్ద కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాల్గొని భక్తులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. రెండు కార్యక్రమాల్లోనూ మట్టి వినాయకుల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా ప్రకృతికి అనుకూలమైన మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. మట్టి వినాయకుడి ప్రతిష్ఠాపన అనేది కేవలం పూజా విధానం మాత్రమే కాదని, మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించే బాధ్యతలో భాగమని అన్నారు. వాసవి క్లబ్, యూత్ క్లబ్ సభ్యులు, అలాగే కుమ్మరి సంఘం సభ్యులు చేపట్టిన పర్యావరణహిత కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. మట్టి వినాయకుల పంపిణీ ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, టీపీసీసీ సభ్యులు కొండా శేఖర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వాసవి క్లబ్, యూత్ క్లబ్ సభ్యులు, కుమ్మరి సంఘం ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజల జీవితాల్లో**

## సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి వెల్లివిరియాలి

**– ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**
**– శ్రీ విశ్వనాథ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఎమ్మెల్యే దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి వెల్లివిరియాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ సింగతి మురళి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, స్థానిక కార్పొరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బోసి గ్రామంలో వరసిద్ది వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే









**బాసర సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** తానూర్ మండలంలోని బోసి గ్రామంలో వరసిద్ధి కర్ర విగ్నేశ్వరున్ని మంగళవారం ఎమ్మెల్యే రామరావ్ పటేల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించి శాలువాతో సత్కరించి, వరసిద్ధి వినాయకుని జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే వరసిద్ధి వినాయకుడు ప్రజలను సుఖ సంతోషాలతో, ఉంచాలని ఆకాంక్షించారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు పుష్కలంగా కురిసి రైతు మోహంలో ఆనందం వెల్లి విరియాలని మొక్కుకు న్నట్లు చెప్పారు. ఆయన వెంట భైంసా మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి తో తానూర్, ముధోల్ మండలాల బిజెపి నాయకులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ కొయ్య బొమ్మల సంరక్షణకు ప్రత్యేక చర్యలు







- పొనికి చెట్ల పెంపకానికి ప్రోత్సాహం
- పుష్కరాల్లో విక్రయాలు, ప్రదర్శనకు స్టాళ్లు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ కొయ్య బొమ్మల కళను పరిరక్షిస్తూ, కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.

మంగళవారం నిర్మల్ పట్టణంలోని కొయ్య బొమ్మల ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొయ్య బొమ్మల చరిత్ర, తయారీ విధానం, మార్కెటింగ్, కళాకారుల పరిస్థితి, పొనికి కర్ర లభ్యత తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మల్ కొయ్య బొమ్మలకు దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కళ ద్వారా నిర్మల్ జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ కళను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బొమ్మల తయారీకి ప్రధానంగా ఉపయోగించే పొనికి చెట్ల పెంపకానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను నిర్మల్ కొయ్య బొమ్మల మార్కెటింగ్‌కు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

బాసరలో రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా కొయ్య బొమ్మల ప్రదర్శన, విక్రయాల కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొయ్య బొమ్మల కళ అభివృద్ధి, కళాకారులకు మరింత ప్రోత్సాహం, మార్కెటింగ్ అవకాశాల పెంపు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ పరిశీలనలో డీపీవో శ్రీనివాస్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ రాజు, అధికారులు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం ముధోల్ కేజీబీవీను (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బందికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అన్ని పూటల మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతి పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని తరగతులకు సంబంధించిన సిలబస్ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే ప్రణాళిక ప్రకారం వారిని సిద్ధం చేయాలన్నారు.

పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ఇప్పటివరకు పూర్తయిన సిలబస్, రోజువారిగా అందిస్తున్న భోజనం, వసతి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

గణితం సబ్జెక్టుకు సంబంధించి పలు లెక్కలను బోర్డుపై విద్యార్థు లతో చేయించి, లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించి, పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. ఏ సబ్జెక్టులో అయినా ఎటువంటి సందేహాలు ఉన్న వెంటనే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

సమీపంలో నిర్మాణం చివరి దశకు చేరుకున్న పాఠశాల భవంతిని కలెక్టర్ పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి భవనాన్ని వినియోగానికి తేవాలని తెలిపారు.

ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మార్లవాయిలో హైమెండార్ఫ్ దంపతుల సేవలను స్మరించుకున్న ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్, ఎమ్ఎల్ఏ మురళి నాయక్







**ఖానాపూర్ సెప్టెంబర్ (15 ప్రజాజ్యోతి) :** ఆదివాసీలకు గిరిజన సమాజానికి విస్తృత సేవలను అందించి వారిని చైతన్యపరిచిన హైమందార్ఫ్ దంపతుల మ్యూజియాన్ని సందర్శించారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామాన్ని ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌లు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మార్లవాయిలోని హైమెండార్ఫ్ మ్యూజియాన్ని సందర్శించి, ఆదివాసీ సమాజం కోసం ప్రొఫెసర్ క్రిస్టోఫ్ వాన్ ఫ్యూరర్-హైమెండార్ఫ్, ఆయన సతీమణి ఎలిజబెత్ బెట్టీ హైమెండార్ఫ్ దంపతులు చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను అధ్యయనం చేసి, వాటిని ప్రపంచానికి పరిచయం చేయడంలో హైమెండార్ఫ్ దంపతులు చేసిన కృషి ఎంతో ప్రత్యేకమైనదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్లవాయి ఆదివాసీ చరిత్ర, సంస్కృతి, సంప్రదా యాలకు నిలువెత్తు ప్రతీకగా డార్క్ సేవలు శిరస్మరణీయమని ఎమ్మెల్యేలు బొజ్జు పటేల్ మురళి నాయకులు నెమరేసుకున్నారు ఆ దంపతుల సేవా దృక్పథాన్ని నేటితరం నాయకులు అరవర్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.

## రీ-సర్వే పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ చిత్రు



**నేరడిగొండ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని బుద్ది కొండ గ్రామంలో జరుగుతున్న సమగ్ర భూ రీ-సర్వే పనులను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ-సర్వే జరుగుతున్న తీరును, సంబంధిత రికార్డులను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులతో, గ్రామ పెద్దలతో సమావేశమై రీ-సర్వేకి సంబంధించి వారికి ఉన్న సమస్యలు, అభ్యంతరాల గురించి ఆరా తీశారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, రీ-సర్వే ప్రక్రియ ద్వారా భూములకు పూర్తి స్థాయి భద్రత చేకూరుతుందని, సర్వే పారదర్శకంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారంలో రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) ఎల్. ప్రభాకర్, తహశీల్దార్ కలీమ్, మండల సర్వేయర్ శంకర్, గ్రామ పరిపాలనా అధికారి (జిపిఓ) వినోద్, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వనాథ ఆలయంలో వినాయకుడికి నడిపెల్లి దివాకర్ రావు ప్రత్యేక పూజలు



**మంచిర్యాల, 15 ,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ విశ్వనాథ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామివారిని



మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యా లతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాం క్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని, విఘ్నేశ్వరుడి కృప ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి భజనలు

**మంచిర్యాల, 15 ,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచి ర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో భక్తిశ్రద్ధలతో సాంస్కృతిక భజన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన భక్తిగీతాలు, భజనలతో ఎమ్మెల్యే నివాసంలో ఆధ్యాత్మిక వాతావర ణం నెలకొంది. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సంతోషం ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం భజన కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభినందించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, సింగిల్ విండో చైర్మన్ నాగభూషణం, మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, కార్పొరేటర్లు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పుష్కరాల నాటికి చెన్నూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**- రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు.. రూ.8 కోట్లతో పుష్కర ఘాట్ల నిర్మాణం**
**- లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం..**
**- మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మంచిర్యాల, 15 ,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** పుష్కరాల నాటికి చెన్నూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు . 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని చెన్నూరు పట్టణంలో రూ.70 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. పుష్కరాలకు దాదాపు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల కోసం చెన్నూరులో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రూ.8 కోట్లతో నిర్మించనున్న పుష్కర ఘాట్ల నిర్మాణానికి మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం చెన్నూరు మున్సిపాలిటీలోని 3వ వార్డులో గౌడ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, చెన్నూరులో గోదావరి రోడ్డుతో పాటు పట్టణంలోని ప్రధాన రహదారులను కూడా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. చెన్నూరులో రూ.5.50 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెన్నూరు పెద్ద చెరువును రూ.17 కోట్లతో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తామని, పట్టణంలో రూ.30 కోట్లతో అమృత్ 2.0 పనులు చేపడుతున్నామని చెప్పారు. శివ్వారం గోదావరి మోసళ్ల మడుగును కూడా అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. చెన్నూరులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.



రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.1000 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నామని చెప్పారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ఆలయాల అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కాళేశ్వరం, ధర్మపురి, బాసర, భద్రాచలం, కోటిలింగాల, చెన్నూరులోని అంబ అగస్తేశ్వర ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులు, పుష్కర ఘాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతులతో పాటు సకల సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.



ప్రజాజ్యోతి


# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### –జలసిరి పనులను విస్తృతంగా చేపట్టాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ★ చేయూత పెన్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

గద్వాల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరు చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను





స్వీకరిస్తున్న నేపథ్యంలో, వాటిని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి పెన్షన్లు,ఎస్ఐఆర్,తదితర అంశాలపై అన్ని మండలాల తహసీల్దార్లు,ఎంపీడీవోలు,ఇతర అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే భవిత కేంద్రాల్లోని వికలాంగ చిన్నారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఇతర వర్గాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నందున అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.దరఖాస్తుల పరిశీలన అనంతరం మండలాల వారీగా దరఖాస్తుదారుల వివరాలను నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. అభ్యంతరాలు వచ్చిన పక్షంలో వాటిని మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు.అర్హులైన వారందరికీ నిబంధనల ప్రకారం సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయాలని పేర్కొన్నారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని,అనామలీస్ జాబితాలో ఉన్న వారికి నోటీసులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.బీఎల్ఓలు నిబద్ధతతో పనిచేయాలని, సంబంధిత సిబ్బంది హియరింగ్‌కు హాజరుకాని ఓటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించాలని ఆదేశించారు.ఏ,బి,సి కేటగిరీల వారీగా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో అవసరమైన పత్రాలను సేకరించి యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.ఏఈఆర్ఓలు,అదనపు ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు,బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.15వ,ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను పరిశీలించి,వివరాలను జిల్లా పంచాయతీ కార్యాలయానికి పంపించాలని సూచించారు.జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా పంట పొలాల్లో నీటి కుంటలు,కమ్యూనిటీ ఇంకుడు గుంతలు,బోర్‌వెల్ రీచార్జ్ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు.వివిధ రకాల టాయిలెట్ల నిర్మాణాలకు అవసరమైన శాంక్షన్లు పొందిన అనంతరం పనులను చేపట్టాల్సి ఉన్నప్పటికీ కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నెల 17న ప్రజాపాలన దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని,వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
సాదా బైనామా,భూభారతి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించడంతో పాటు రీసర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,ఎన్నికల విభాగం అధికారి మంజుల,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక చవితి శోభాయాత్ర

### –తోడు వినాయక విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆనవాయితీగా నిర్వహిస్తున్న విశ్వకర్మ





ఇంటి నుంచి పతి వినాయక విగ్రహాల ఊరేగింపుతో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా మక్తల్ పట్టణములోని వివిధ వినాయక మండపాలకు చెందిన తోడు వినాయక విగ్రహాలకు విశ్వకర్మ ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.
వినాయక తోడు గణపతుల ఊరేగింపులో రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి తోడు గణపతులను ఆయా వినాయక మండపాల సభ్యులకు వారి వారి విగ్రహాలను తలపైకి ఎత్తారు. అనంతరం భజన కీర్తనలు మధ్య భాజా భజంత్రిలతో తోడు గణపతుల ఊరేగింపు శోభయమానంగా సాగింది. వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తోడు గణపతిని తలపై మోస్తూ తమ మండపాలకు వెళ్లి ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్, జనసేన పార్టీ, హిందూ ధార్మిక సంఘాల సభ్యులు, వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్వలో వినాయకుల ప్రతిష్టాపనలు

### ప్రత్యేక పూజలు పాల్గొన్న నాయకులు

నర్వా సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి
వినాయక చవితి సందర్భంగా నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం రామ్ మందిర్, వద్ద ఆర్యన్ గ్రూప్ యువకుల ఆధ్వర్యంలో ముంబై నుంచి



తెప్పించిన వారి వినాయక విగ్రహాన్ని, వినాయక్ ప్రత్యేక పూజలతో ప్రతిష్టాపనలు చేశారు, ఇదేవిధంగా అన్నదానము చేశారు, మొదటి రోజు అన్నదాన కర్త కట్ట అడివి చిన్న నరసింహులు, ఇదేవిధంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కద్రెమ్మ గుడి వినాయక్, తిలక్ నగర్ లో వినాయక్, గొల్ల గిరిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో, వాల్మీకి దేవాలయం వద్ద, శ్రీ వెంకటేశ్వర దేవాలయం వద్ద, దేవాలయం వద్ద , ఇదేవిధంగా ఆయా వాడల్లో రాత్రి 11 గంటల వరకు వినాయకులను ప్రత్యేక పూజలతో ప్రతిష్టాపదాలు చేశారు, ప్రత్యేక పూజలతో మండపాల్లో గణేశుల విగ్రహాలను ప్రతిష్టాపన చేశారు, ఈ పూజ కార్యక్రమాలలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు., ఇదే విధంగా మండలంలోని ఆయా గ్రామాలలో గణేష్ చవితి సందర్భంగా గ్రామ గ్రామాల్లోని ప్రధాన వీధులలో గణేష్ మండపాలన ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలతో ప్రతిష్టాపన చేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు,

## పనిభారం తగ్గించాలి

### కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా.. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

గద్వాల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి): పనిభారం తగ్గించి,తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా



నిర్వహించారు.పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నిరసనలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ,అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న తమపై అదనపు పనిభారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదనపు పనులతో విధుల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.పనిభారం తగ్గించి విధులను సులభతరం చేయడంతో పాటు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,సమస్యలు పరిష్కరించే వరకు దశలవారీగా ఆందోళన కొనసాగిస్తామని అంగన్‌వాడీ కార్యకర్తలు స్పష్టం చేశారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలకు జలాభిషేకం

### –జోరుగా కొనసాగుతున్న స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ వారోత్సవాలు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ వారోత్సవాలలో భాగంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్,స్వామి వివేకానంద విగ్రహ వ్యవస్థాపక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు



జలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద బసవేశ్వర స్వామి నుండి ప్రారంభించుకొని చిట్యాల చాకలి ఐలమ్మ,భగత్ సింగ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జవహర్ లాల్ నెహ్రూ,మహాత్మా గాంధీ,సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాలకు ఏబీవీపీ నాయకులు,రాజకీయ ప్రముఖులు, వ్యాపార వ్యక్తులు జలాభిషేకం వేసి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి వారిని స్మరించుకున్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామంటూ నినాదాలు చేస్తూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన గొప్ప ఆధ్యాత్మిక గురువు,తత్వవేత్త మరియు దేశభక్తుడు భారత యువతకు శక్తి,ఆత్మవిశ్వాసమే జీవితమని బోధించిన మహనీయుడు స్వామి వివేకానంద విగ్రహాన్ని ఈనెల 21న మక్తల్ పట్టణంలో ఆవిష్కరణ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే మొదటి రోజు వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం ఈరోజు



రెండవ రోజు పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, గురువారం జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ, శుక్రవారం పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, శనివారం కళాశాలల స్థాయిలో కబడ్డీ పోటీలతో పాటు ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సెప్టెంబర్ 21న మక్తల్ పట్టణంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో భారత యువతకు ఆదర్శకుడైన మహనీయుడు స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు,స్వామి వివేకానంద విగ్రహ వ్యవస్థాపక కమిటీ సభ్యులు,రాజకీయ ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తుకు తగ్గ బరువు లేని వారికి చైల్డ్ డెవలప్‌మెంట్ కార్డులు:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ★ పౌష్టికాహారంపై విస్తృత అవగాహన కల్పించాలి

### ★ బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు ప్రత్యేక ఆహార కిట్లు..

గద్వాల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పౌష్టికాహారం ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఈ నెల 9 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు 'మన అంగన్‌వాడీ..మన బాధ్యత' నినాదంతో నిర్వహిస్తున్న 9వ,జాతీయ పోషణ మాసం కార్యక్రమాలపై మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఆరు నెలల వరకు శిశువులకు తల్లిపాలు తప్పనిసరిగా అందించేలా తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు బాలామృతాన్ని సద్వినియోగం చేసుకునేలా, సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు షెడ్యూల్ ప్రకారం నిర్వహించే పోషణ మాసం కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆదేశించారు.ఎత్తుకు తగ్గ బరువు లేని చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వారికి చైల్డ్ డెవలప్‌మెంట్ కార్డులు అందించి ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.ఆరోగ్య సమస్యలున్న చిన్నారులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని,అవసరమైతే హైదరాబాద్‌లోనూ పరీక్షలు,చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు ప్రత్యేక ఆహార కిట్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పోషణ వాటికలను ఏర్పాటు చేసి వివిధ రకాల కూరగాయలు,ఆకుకూరలను పెంచాలని సూచించారు.ఈ నెల 22వ,తేదీ నుంచి జిల్లాలోని హైస్కూళ్లు,రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్న సుమారు 40 వేల మంది



విద్యార్థులకు హెల్త్ కార్డులు అందించి,వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం పోషణ మాసానికి సంబంధించిన గోడపత్రికలను,'బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు'పేరుతో రూపొందించిన బుక్‌లెట్లను,ఎస్ఎస్ఎఫ్‌పీ (సూపర్‌వైజ్డ్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం) గోడపత్రికలను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీడబ్ల్యూఓ సునంద,డీఈఓ విజయలక్ష్మి ,డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి,డీపీఓ శ్రీకాంత్,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కబ్జాకు గురవుతున్న మక్తల్ పెద్ద చెరువు అలుగు

### –పెద్ద చెరువు అలుగు కబ్జాకు పాల్పడుతున్న అధికారుల చర్యలు కరువు

### –ముంపుకు గురవుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలను కాపాడేది ఎవరు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): మక్తల్ పెద్ద చెరువు అలుగు స్థలాన్ని కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్న గత కలెక్టర్ల ఆదేశాలను ఇరిగేషన్ అధికారులు పెడచెవిన పెడుతూ ఆక్రమణకు పాల్పడుతున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే ప్రతిసారి కబ్జాకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని





పెద్ద చెరువు అలుగు నీరు వెళ్లే మార్గాన్ని గతంలో కబ్జా చేసి కాంప్లెక్స్ నిర్మించడం వల్ల భారీ వర్షాలు కురిసినప్పుడు చెరువు అలుగు నీరు లోతట్టు ప్రాంతాలలోకి వెళ్లి జలమయం కావడంతో రజక వాడ,చెన్నకేశవ నగర్ ఆయా కాలనీలలో ఇళ్లలోకి నీరు చేరడం వల్లప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గత కలెక్టర్ హరిచంద్ర తో పాటు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కబ్జాకు గురైన స్థలంపై పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్ ఆదేశాలను అధికారులు పెడచెవిన పెట్టి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రతిసారి అలుగు కబ్జాకు గురవుతుందని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో విచారణ జరిపి చర్యలు తీసుకునింటే చెరువు అలుగు నీరు వెళ్లే స్థలం కబ్జా అయ్యేది కాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆక్రమణకు గురైన చెరువు అలుగులో మట్టిని తొలగించే విధంగా చర్యలు చేపట్టకపోతే ఈ రెండు లోతట్టు ప్రాంతాలు జలమయమై తీవ్ర ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని కావున సంబంధిత ఇరిగేషన్ అధికారులు కబ్జాకు గురైన అలుగు స్థలంపై సరైన విచారణ జరిపించి అక్కడి నుండి మట్టిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడు చిన్నంబావి మండల సర్వసభ సమావేశం:ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్


చిన్నంబావి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): చిన్నంబావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెప్టెంబర్ 16-09-



2026 నాడు బుధవారం ఉదయం 10.30 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శగౌడ్ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.ప్రజాప్రతినిధులందరూ సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని పాత్రికేయులు కూడా సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షానికి కూలిన గోడ.. కూలీకి నిలువ నీడ కరువు





**పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని అల్లూరి కాలనీకి చెందిన చెనమాల లక్ష్మయ్య (58) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కూలీ నాలి చేసి సంపాదించిన డబ్బుతో చిన్న రేకుల షెడ్ నిర్మించుకొని, ఒంటరిగా జీవిస్తున్నారు. అయితే సోమవారం కురిసిన భారీ వర్షానికి ఆయన నివాసంలోని ఒక వైపు గోడ పూర్తిగా కూలిపోయింది. దీంతో షెడ్ కూడా ప్రమాదకరంగా మారడంతో లక్ష్మయ్య తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వర్షం సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోజువారీ కూలీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్న తనకు ఇల్లు మరమ్మతులు చేసుకునే ఆర్థిక స్థోమత లేదని లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు ఇందిరమ్మ ఇల్లు లేదా తక్షణ గృహ సహాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా ఓరియంటల్ ఇన్సూరెన్స్ 80వ ఫౌండేషన్ డే

- పాలసీదారుల నమ్మకమే ఓరియంటల్ ఇన్సూరెన్స్‌కు బలం
- చీఫ్ బిజినెస్ మేనేజర్ జె. నాగేశ్వరరావు




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):** నగరంలోని ములుగు రోడ్డులో గల ఓరియంటల్ ఇన్సూరెన్స్ హనుమకొండ బ్రాంచి కార్యాలయంలో సంస్థ 80వ ఫౌండేషన్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచి చీఫ్ బిజినెస్ మేనేజర్ జె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఇన్సూరెన్స్ అడ్వైజర్లు పాల్గొని సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బ్రాంచి చీఫ్ బిజినెస్ మేనేజర్ జె. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాలుగా పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ మెరుగైన సేవలను అందిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సంస్థపై పాలసీదారులు ఉంచిన విశ్వాసమే తమకు ప్రధాన బలమని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బీమా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నప్పటికీ, పాలసీదారుల అవసరాలకు అనుగుణంగా సేవలను మరింత సులభతరం చేసేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రస్తుతం బీమా రంగంలో అనేక ప్రైవేట్ సంస్థలు తీవ్ర పోటీ ఇస్తున్న నేపథ్యంలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ పాలసీదారులకు మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకొస్తోందన్నారు. డిజిటల్ సాంకేతికతను వినియోగించుకోవడంతో పాటు కస్టమర్లకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా క్లెయిమ్స్ సేవల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పాలసీదారులకు అండగా నిలుస్తున్నామని నాగేశ్వరరావు పేర్కొన్నారు. అర్హత కలిగిన క్లెయిమ్స్‌ను సకాలంలో పరిష్కరించడంతో పాటు ఆరోగ్య బీమా పాలసీదారులకు క్యాష్‌లెస్ సేవలు అందించేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. పాలసీ తీసుకున్న నాటి నుంచి క్లెయిమ్ పరిష్కారం వరకు కస్టమర్లకు అవసరమైన సహకారం అందించడమే తమ లక్ష్యమన్నారు. అనంతరం బ్రాంచి డిప్యూటీ మేనేజర్ సంతోష్ భార్గవ్ మాట్లాడుతూ 80 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో సంస్థ ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ పాలసీదారుల విశ్వాసాన్ని చూరగొందని, భవిష్యత్తులోనూ అదే నిబద్ధతతో సేవలను కొనసాగిస్తామని తెలిపారు. కస్టమర్ల అవసరాలు, మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొత్త సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ సంస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్(అడ్మినిస్ట్రేషన్) శ్రీనివాస్, జి. సత్యనారాయణ, కె. భద్రి ప్రసాద్, పి. మదన్, బి. వెంకటేశ్వర్లు, ఆవునూరి కుమారస్వామి, ప్రదీప్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా రాపోలు పృథ్వీ






**రఘునాథపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండలంలోని కాంచనపల్లి గ్రామానికి చెందిన రాపోలు పృథ్వీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ పెట్టం నవీన్ నాయకత్వంలో రాష్ట్ర సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యతలో భాగంగా రాపోలు పృథ్వీ కి కీలక బాధ్యతలు అప్పగించారు.

ఈ సందర్భంగా రాపోలు పృథ్వీ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి బాధ్యతను అప్పగించిన టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ పెట్టం నవీన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.


తన రాజకీయ ప్రయాణంలో ప్రోత్సాహం అందిస్తూ, తనపై నమ్మకం ఉంచిన మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీ కావ్య, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, జిల్లా అధ్యక్షులు ధన్వంతి, ఘనపూర్ స్టే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగాపురం ఇందిరా, జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షుడు మరుజోడు రాంబాబు ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ విజయానికి సోషల్ మీడియా ఒక శక్తివంతమైన వేదిక. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారాన్ని చేపట్టే దిశగా సోషల్ మీడియా సైనికుల పాత్ర అత్యంత కీలకం. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ, ప్రతి ఒక్కరికి చేరవేసేలా పనిచేస్తాను. పార్టీ అప్పగించిన బాధ్యతను ఒక పదవి గా కాకుండా, ఒక అవకాశంగా భావించి నిబద్ధతతో పనిచేస్తాను" అని రాపోలు పృథ్వీ పేర్కొన్నారు.

రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా రాపోలు పృథ్వీ నియామకంపై జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యమా? లేక లోపాయికారీ సహకారమా?

- నెల రోజులు గడిచినా చర్యలు శూన్యం..
- పర్వతగిరిలో పాత ఇంటి నంబర్‌తో కొత్త ఇంటి రిజిస్ట్రేషన్‌పై మౌనం ఎందుకు?




**పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మించిన కొత్త ఇంటికి పాత ఇంటి నంబర్‌ను ఉపయోగించి గిఫ్ట్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారనే ఆరోపణలపై అధికారులకు ఫిర్యాదులు అందినా, దాదాపు నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం పర్వతగిరిలో చర్చనీయాంశంగా మారింది. బాధితుడు ఇప్పటికే పర్వతగిరి ఎంపీడీవో, పర్వతగిరి పోలీస్ స్టేషన్, మండల ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినట్లు చెబుతున్నాడు. అంతేకాకుండా గ్రామపంచాయతీకి ఆర్టిఐ ద్వారా సమాచారం కోరగా, సంబంధిత కొత్త ఇంటికి గ్రామపంచాయతీ అనుమతి లేదని రికార్డుల ఆధారంగా సమాచారం అందినట్లు బాధితుడు పేర్కొంటున్నాడు. అయితే అనుమతి లేని కొత్త ఇంటికి పాత ఇంటి నంబర్ ఎలా ఉపయోగించబడింది? ఆ ఇంటి వివరాలు ఏ ప్రాతిపదికన పంచాయతీ రికార్డుల్లోకి వచ్చాయి? రిజిస్ట్రేషన్ సమయంలో పాత ఇంటి నంబర్‌ను ఉపయోగించేందుకు ఎవరు సహకరించారు? అనే ప్రశ్నలు ఇప్పుడు అధికారుల ముందున్నాయి.

- ఫిర్యాదులు వెళ్లాయి.. ఫైళ్లు కదల్లేదా? ఒక సామాన్యుడు ఆధారాలతో అధికారుల తలుపు తట్టినప్పటికీ, విచారణలో స్పష్టత లేకపోవడంపై బాధితుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాడు.

నిర్మాణానికి అనుమతి లేదని పంచాయతీ రికార్డులు చెబుతున్నప్పుడు.. అదే నిర్మాణానికి పాత ఇంటి నంబర్ ఎలా ఉపయోగించబడిందో తేల్చాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అని ప్రశ్నిస్తున్నాడు. నెల రోజులు గడుస్తున్నా సంబంధిత కార్యదర్శి, సిబ్బంది పాత్రపై సమగ్ర విచారణ జరగకపోవడం వెనుక కారణమేంటి? ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమా? లేక ఎవరికైనా లోపాయికారీ సహకారం అందిందా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

–రికార్డులు బయటపెడతాయా అసలు నిజం?

ఇంటి నంబర్ కేటాయింపు రిజిస్టర్, నిర్మాణ అనుమతుల రికార్డులు, ఇంటి పన్ను వివరాలు, పంచాయతీ తీర్మానాలు, సంబంధిత ధ్రువపత్రాలు, గిఫ్ట్ డీడ్‌లో పేర్కొన్న వివరాలను అధికారులు సమగ్రంగా పరిశీలిస్తే అసలు విషయం బయటపడే అవకాశం ఉంది. అందువల్ల సంబంధిత రికార్డులను భద్రపరిచి, వాటిలో మార్పులు జరిగాయా లేదా అన్నదీ పరిశీలించాల్సిన అవసరం ఉందని బాధితుడు కోరుతున్నాడు.

–జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి

ఈ వ్యవహారంపై స్వతంత్రంగా సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులెవరైనా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. అలాగే తన అనుమతి లేకుండా పాత ఇంటి నంబర్‌ను ఉపయోగించి జరిగినట్లు ఆరోపిస్తున్న రిజిస్ట్రేషన్‌పై సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా చట్టపరమైన పరిశీలన జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

# విమోచన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాలి



బీజేపీ నాయకురాలు రావు పద్మారెడ్డి..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకురాలు రావు పద్మారెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కు ఈ మేరకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా రావు పద్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వీరుల చరిత్ర, అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్ పటేల్ చొరవతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం పాలన ముగిసి తెలంగాణలో మువ్వన్నెల జెండా ఎగిరిందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. విమోచన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు. పరకాలలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్మించిన అమరధామం తరహాలో తెలంగాణ వ్యాప్తంగా విమోచన పోరాటంతో ముడిపడిన ప్రాంతాలను గుర్తించి స్మృతికేంద్రాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కృషితో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసిన నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు విస్మరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని రావు పద్మారెడ్డి ప్రశ్నించారు. వెంటనే సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పగడాల కాళీప్రసాద్, పులి సర్రోతం రెడ్డి, రాష్ట్ర నాయకులు గుజ్జ సత్యనారాయణరావు, రావుల కిషన్, మాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందగట్ల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధుతో పాటు పలువురు జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

గొల్లపల్లి సర్పంచ్ తీగల పరశురాములు



**దేవరుప్పుల, సెప్టెంబరు 15 (ప్రజాజ్యోతి) :** గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గొల్లపల్లి సర్పంచ్ తీగల పరశురాములు అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో సర్పంచ్ తీగల పరశురాములు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి పాల్గొని గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు, పోషకాలు అందుతాయని వివరించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటంతో పాటు రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రావు, అంగన్‌వాడీ టీచర్ సుచరిత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి..

రాష్ట్ర బీజేపీ నాయకులు డా. సంతోష్‌కుమార్..



**పరకాల, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర బీజేపీ నాయకులు డా.సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. 1948లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గత కాంగ్రెస్, టీఆర్ఎస్/బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. విమోచన పోరాటంలో పరకాలకు ప్రత్యేక స్థానం ఉందని, జాతీయ జెండా కోసం పోరాడిన పరకాల అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17న బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఎగురవేసి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించాలని కోరారు.

# గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులు

భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో గణనాథులు కొలువుదీరారు. గ్రామాలు, ప్రధాన కూడళ్లు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. ఉదయం నుంచే భక్తులు గణపతికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. గణేష్ మండపాలను విద్యుత్ దీపాలతో, రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేయడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. యువత పెద్ద సంఖ్యలో ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములవుతూ నవరాత్రి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. మండపాల వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. భక్తులు ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను కాపాడాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆది సాయన్న



**దేవరుప్పుల సెప్టెంబరు 15 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆది సాయన్న పిలుపునిచ్చారు. మంగళవారం కడవెండి గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమం నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ నిజాం రాచరికం, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ప్రజలకు వివరించారు. సెప్టెంబరు 11 నుంచి 17 వరకు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వారోత్సవాలను జయప్రదం చేయాలని అన్నారు. పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చొప్పరి సోమయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆరెల్లి రవి, సీపీఎం నాయకులు నాగేష్, రాజు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- రాయపర్తి మండల అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్ర సమీక్ష
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధికారులకు కఠిన ఆదేశాలు.
- ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే సహించబోమని స్పష్టం - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాయపర్తి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,సర్పంచులతో, కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్షసమావేశంనిర్వహించారు.రాయపర్తి మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై శాఖల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటోందని, అదే స్ఫూర్తితో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు ఎలాంటి ఆలస్యం లేకుండా అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామాలను తరచూ సందర్శించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

సమావేశంలో తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, గ్రామీణ రహదారుల మరమ్మతులు, పారిశుధ్యం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు, వ్యవసాయ శాఖ పనితీరు, సాగునీటి సమస్యలు, పింఛన్లు, రేషన్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు ఎక్కడ పెండింగ్‌లో ఉన్నాయో గుర్తించి వాటిని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే చర్చించి పరిష్కార మార్గాలను సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని, చిన్న సమస్య అయినా నిర్లక్ష్యం చేయవద్దని అధికారులకు సూచించారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి., రాయపర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేసాము లోమండలానికి చెందిన వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఓట్లు కావాలి.. హామీల అమలు వద్దా..?

## వెయ్యి రోజులు దాటినా 12 హామీలకు దిక్కేది..?

## చేవెళ్ల ఎస్సీ-ఎస్టీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని తుంగతుర్తి లో బీఆర్ఎస్ నిరసన

తుంగతుర్తి, సెప్టెంబర్15,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపోస్టో లో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన 12 హామీలను వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ గిరిజన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో గిరిజన నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన 12 హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటిన ఇప్పటివరకు ఒక్క హామీని అమలకు చేరుకోవడం దురదృష్టకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, రావులపల్లి సర్పంచ్ చింతకుంట్ల మనోజ్,గిరిజన మాజీ సర్పంచ్ లు యాకు నాయక్,రాములు నాయక్, విరోజీ నాయక్, శంకర్ నాయక్,పూన్య నాయక్,నాయ కులు దశరధానాయక్. పూర్ణ నాయక్. నాగునాయక్. వీరునాయక్. బూక్య ధర్మ,బూక్య రవి,పులాని, గోపాల్, బూక్య శ్రీను, మండల నాయకులు గుండగాని దుర్గయ్య మాల్యాల రాములు. గోపగాని రమేష్,గాజుల యాదగిరి,గోపగాని వెంకన్న, తడకమళ్ల రవి, మల్లిఖార్జున్,మధు,తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

కేతేపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ వార్డు మెంబర్ వడ్డె ప్రభాకర్, విద్యా కమిటీ చైర్మన్ కందుకూరి నాగయ్య, వస్కుల



వెంకన్న, వడ్డె ఎల్లేశ్, వడ్డె రాంబాబు, వడ్డె మాణిక్యం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పాలనకు ఆకర్షితులై పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# నల్లగొండను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి

## రూ.107 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నల్లగొండ, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవ



ర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ మండలం రాములబండ గ్రామ సమీపంలో రూ.107 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సుమారు రూ.850 కోట్లతో వివిధ రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పనుల్లో ఇప్పటికే 600 మీటర్ల పురోగతి సాధించినట్లు మంత్రి తెలిపారు. అవసరమైన అదనపు నిధులను సమకూర్చుకుని జూలై 2028 నాటికి సొరంగ మార్గం పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సొరంగ మార్గం పూర్తయితే నల్లగొండ రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించడమే తన ధ్యేయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రెండవ రోజు వినాయక పూజలు

## మండపాల వద్ద భక్తుల కోలాహలం

తుంగతుర్తి, సెప్టెంబర్15,(ప్రజా జ్యోతి): వినాయక చవితి పండుగ సందర్భంగా రెండవ రోజు వినాయక మండపాల వద్ద భక్తులు



భక్తిశ్రద్ధలతో పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వీధివీధినా ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక మహిళలు యువకులు, భక్తులు పాల్గొని స్వామి వారికి మొక్కలు చెల్లించుకున్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం 18, 19న దీక్షలు

నల్లగొండ, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి ): నల్లగొండ నగర జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల



18, 19 తేదీల్లో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న దీక్షలకు సంబంధించి యూనియన్ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

## ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది: ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని



ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం కేతేపల్లి మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మంజుల మాధవరెడ్డి. చీకటిగూడెం సర్పంచ్ కోట విజయలక్ష్మి పూర్ణచంద్రరావు, మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, కేతేపల్లి సర్పంచ్ బీరం జాన్ రెడ్డి, ఇనుపాముల సర్పంచ్ బజ్జ సుందర్, కాంగ్రెస్ నాయకులు విక్రమ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు రకాల సన్నధాన్యం వివరాలను డీలర్ షాపులలో ఆన్లైన్ చేసుకోవాలి

## డిజిటల్ క్రాఫ్ట్ సర్వేర్లు పరిశీలిలన

## జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మల, మండల ఏవో శ్రీనివాస్

ఆలేరు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల సన్నధాన్యం విత్తనాల వివరాలను రైతులు సెప్టెంబర్ 18 వ తేదీ లోపు డీలర్ షాపులలో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మల, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో సన్నధాన్యం డిజిటల్ క్రాఫ్ట్ సర్వేర్ లను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడు సన్నవూరి రకాల ధాన్యానికి కొనుగోలు సమయంలో క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ అందజేయనున్న నేపథ్యంలో సంబంధిత రైతులు తప్పనిసరిగా విత్తనాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎంపికి చేసిన బీపీటీ 5204 , ఆర్ఎన్ఆర్ 15048 , హెచ్ఎంటి సోనా, వరంగల్ 44, కేఎన్ఎం 16 38, కేఎన్ఎం 77 15, జైశ్రీరామ్ సన్న వరి రకాల సాగు చేస్తున్న రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ల వద్దకు పట్టాదారు పాసుబుక్కు మొబైల్ నెంబర్తో వెళ్లి వెంటనే ఆన్లైన్లో సన్న వడ్ల విత్తనాల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఒకవేళ డీలర్ వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు పరిశోధన స్థలల వద్ద విత్తనం కొనుగోలు చేసిన మరియు సొంత విత్తనం సాగు చేస్తున్న రైతులు స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు సమర్పించి సన్నతనం సాగు చేసినట్లు నమోదు చేయించుకోవాలన్నారు.



ఈ ప్రక్రియను సెప్టెంబర్ 18, 2006 తేదీ లోపు పూర్తి చేసుకోవాలని అదేవిధంగా మండలంలో ప్రైవేటు సర్వేయర్లు ద్వారా డిజిటల్ క్రాఫ్ట్ సర్వే నిర్వహించడం జరుగుతుంది కాబట్టి సర్వేను రైతులందరూ సద్వినియోగం చేసుకొని వారి యొక్క సర్వే నెంబర్లు ఏ పంటలు వేశారు నమోదు చేయవలసిందిగా సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంజయ్య మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగం మరువలేనిది

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

తుంగతుర్తి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి); తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలు మరువలేనివని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం తుంగతుర్తి మండలం వెంపటి, అన్నారం గ్రామాల్లో సాయుధ పోరాట యోధులు దాయం రాజిరెడ్డి, దొగ్గరి ముత్తిలింగం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి, పేదల హక్కుల కోసం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో దాయం రాజిరెడ్డి, దొగ్గరి ముత్తిలింగం పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండలాల్లో సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, ఆనాటి పోరాట యోధుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దాయం రాజిరెడ్డి మనవరాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ఎల్లెంల యాదగిరి, బూర వెంకటేశ్వర్లు, నందూరి కర్ణకుమారి, రాజారాం, వెంపటి సర్పంచ్ తప్పెట్ల ఎల్లయ్య, ఎనగందుల విష్ణుమూర్తి, గుండగాని నరసయ్య, కొండగడుపుల ముత్తయ్య,ఎడవల్లి శ్రీకాంత్, పాల్వాయి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు

ఆలేరు సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి ): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు





ప్రసాదించాలని, ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా గణనాథుడిని ప్రార్థించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా సహజసిద్ధమైన పద్ధతిలో వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు.ఈ పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ

## 9వ వార్డు కౌన్సిలర్ ఆంజనేయులు

ఆలేరు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 9వ వార్డులో వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మొక్కను పెంచే బాధ్యత ప్రతి



ఒక్కరి పైన ఉన్నదని గుర్తు చేశారు. మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణ నని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు సలీం, మున్సిపల్ సిబ్బంది మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

## గ్రామ సర్పంచ్ మొగులగానీ నరసయ్య

ఆలేరు సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ మొగుల గాని నరసయ్య గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గణనాధుని నిర్వాహకులు ఏదు కృష్ణ, వట్టపు రాకేష్, వెంకటేష్, జాంగిర్, మధు, ఉపేందర్, ఉదయ్ మహిళలు యువకులు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు



## హాజీపూర్ తాండలో ముగిసిన గిరిజన ఉపవాస దీక్షలు

★ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
★ ఆకట్టుకున్న గిరిజన మహిళల సంప్రదాయ నృత్యాలు

**ఎల్లారెడ్డి, సెప్టెంబరు 15(ప్రజా జ్యోతి )** మండలంలోని హాజీపూర్ తండాలో గిరిజన మహిళలు భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఐదు మంగళవారాల ఉపవాస దీక్షలు మంగళవారం ముగిశాయి. ఉపవాస దీక్షల ముగింపు సందర్భంగా తండా గిరిజనులు, మహిళలు జగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్, తపస్వి రామారావు మహారాజ్ లను భక్తిశ్రద్ధలతో పూజించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉ





ండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించులున్నారు. అనంతరం గిరిజన మహిళలు సంప్రదాయ దుస్తుల్లో గోర్ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. సంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్ తాండ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**ప్రజా జ్యోతి. బోధన్ సెప్టెంబర్ 15..** వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో సార్వజనిక్ ఆధ్వర్యంలో సోమవారం వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సార్వజనిక్ అధ్యక్షుడు పూజారి లింగం, ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

★ హామీలు అమలు చేయకుండా పోడు భూములపై కేసులా? ★ 17న ప్రతి తండాలో నిరసనలు: బాజిరెడ్డి గోవర్ధన్

**బాన్సువాడ, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 15:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 1000 రోజులు పూర్తవుతున్నా గిరిజనులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. మంగళవారం బాన్సువాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వారినే విస్మరిస్తోందని ఆరోపించారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములపై చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. గిరిజన సంక్షేమానికి తగిన నిధులు కేటాయించడంలో, హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

**17న ప్రతి తండాలో నిరసనలు**

గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 17న బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతి తండాలో నిరసన దీక్షలు, ఆందోళనలు నిర్వహించనున్నట్లు గోవర్ధన్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు





ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

**బీఆర్ఎస్ హయాంలోనే గిరిజనులకు మేలు**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజనులకు నిజమైన మేలు జరిగిందని గోవర్ధన్ పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో 57 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

ఈ సందర్భంగా బాన్సువాడ మండలం పులికుచ్చ తండాకు చెందిన మాజీ సర్పంచ్ పీర్‌సింగ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, మోరిల్ శ్రీనివాస్‌రావు, జుబేర్, ధర్మతేజ, మోచి గణేష్, బోడ చందర్, సాయిబాబా, ఖలీల్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలింపుపై ఇందల్వాయి పోలీసుల కొరడా

★ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ఇందల్వాయి:** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రం పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టారు. తిరుమన్ పల్లి ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న పలు ట్రాక్టర్ ఇందల్వాయి పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్థానికంగా కొంతకాలంగా రాత్రింబవళ్లు ఇసుక ట్రాక్టర్ల రాకపోకలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక అవసరమనే పేరుతో కొందరు అనుమతులు లేకుండానే ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలింపును ప్రశ్నించే వారిపై కొందరు ట్రాక్టర్ నిర్వాహకులు, ఇసుక తరలింపుదారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. తమ వాహనాల ఫోటోలు ఎందుకు తీస్తున్నారని ఎదురు ప్రశ్నించడంతో పాటు, వాహనాలకు బ్రేకులు ఫెయిల్ చేసి ప్రమాదానికి గురిచేస్తామని బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న ఇందల్వాయి పోలీసులు తిరుమన్ పల్లి ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేకుండా ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్



నుగుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని, అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునే క్రమంలో తమను బెదిరిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందల్వాయి మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు చేపట్టిన ఈ చర్యలపై స్థానికంగా చర్చ జరుగుతుందని స్థానికులు తెలిపారు

## శ్రీ వెంకటేశ్వర మిల్క్ డైరీ యజమాని మానుకొండ శ్రీకాంత్ రెడ్డి దంపతులు వినాయకునికి ప్రత్యేకపూజలు



**ప్రజాజ్యోతి బోధన్ సెప్టెంబర్ 15.** బోధన్ పట్టణంలోని ఆచన్పల్లి ఒకటో వార్డులో శ్రీ వెంకటేశ్వర మిల్క్ డైరీ యజమాని శ్రీకాంత్ రెడ్డి దంపతులు వినాయకునికి కుమారుడు కుమార్తె మొదటిరోజు ప్రత్యేక పూజలు చేశారు అలాగే వారి తల్లిదండ్రి కూడా వినాయకుని పూజలో పాల్గొన్నారు వినాయకుడు ఎప్పుడు మమ్మల్ని మా కుటుంబాన్ని ఎల్లవేళలా చల్లగా చూడాలని అతనికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ప్రత్యేక పూజలో ఆచన్ పల్లి ఒకటవవార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి మరియు వజ్రాల రామకృష్ణ అభిలాష్ సాంబిరెడ్డి ఆచన్ పల్లి గ్రామస్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ. అనంతరం స్వీటు నైవేద్యం పులిహోర ప్రసాదంగా స్వీకరించడం జరిగింది



## మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**రాయికోడ్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ సుధాకర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన ఉ




పాధ్యాయులను గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ జగదీశ్వర్, ఎంఈఓ నర్సింలు, ఎంపీడీవో షరీఫ్, సర్పంచ్ రాధా తుకారం, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

★ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

**కల్హేర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. కల్హేర్ మండలం మార్డి గ్రామంలో మంగళవారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్





ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. పేదలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు వారి మాటలను నమ్మవద్దని సూచించారు. అలాగే నల్లవాగు కాలువల్లో పూడికతీత, బుష్ కటింగ్ పనులు చేపట్టి నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరిచామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు





సాగునీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. విజయలక్ష్మి-- రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక సీనియర్ నాయకులు వై. నరసింహారెడ్డి, జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా బూచి నెల్లి పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమం

**జహీరాబాద్, సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచి నెల్లిలో ఉపాధ్యాయు లు మరియు విద్యార్థులు హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు రంగు రంగుల చాట్ల పైన ప్రాచీన కవుల గురించి, ఆధునిక కవుల గురించి వ్రాసి ప్రదర్శించారు. పదవ తరగతి విద్యార్థిని బి శ్రావ్య భక్తి కాల కవయిత్రి మీరాబాయి జీవిత చరిత్రను అద్భుతంగా వివరిస్తూ ప్రదర్శించింది అలాగే 10వ తరగతి మరో విద్యార్థిని సానియా బేగం హిందీ భాష గొప్పతనాన్ని గురించి వ్రాసి భాష పట్ల ఉన్న అభిమా నాన్ని చాటుకున్నది ఇలా పాఠశాల విద్యార్థులు తమ చాట్ల ద్వారా హిందీ భాష గొప్పతనాన్ని కొనియాడారు. తదుపరి పాఠశాల ఆవరణ.లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మాణయ్య మాట్లాడుతూ హిందీ మన భాష, మన అందరి భాష కూడా అని అన్నారు హిందీ మన రాష్ట్ర భాష మరియు మన జాతీయ భాష కూడా అన్నారు. ఈ భాషను ప్రతి ఒక్కరూ నేర్చుకొని హిందీ భాష వల్ల ఉన్న ప్రయోజనా లను అందుకోవాలి అని అన్నారు. పాఠశాల హిందీ ఉ





పాధ్యాయులు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలందరికీ ఒక్కతాటిపైకి తెచ్చిన భాష హిందీ అని అన్నారు హిందీ దేశ్ కి భాష, జన జన కి భాష, దిల్ కి భాష, ప్రేమ్ కి భాష అన్నారు హిందీ హమారీ రోజి రోటి హై అన్నారు హిందీ భాష ప్రజల మనసును దోచుకున్న గొప్ప భాష అన్నారు దీని లిపి దేవనాగరి అని అన్నారు దేవ నాగరి యొక్క గొప్పతనం ఇందులో ఏదైతే వ్రాయబడునో అదే చదువబడును అని అన్నారు ప్రాచీన కాలము నుండి అనేకమంది కవులు మరియు సాహిత్య కారుల పోరాట ఫలితంగా మన భారత ప్రభుత్వం రాజ్యాంగంలో ఆర్టికల్ 343 (1) లను అనుసరిస్తూ 14 సెప్టెంబర్ 1949 లో రాష్ట్ర భాషగా గుర్తింపు పొందినది అన్నారు. నేటి వరకు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో ఈ హిందీ దివస్ కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా జరుపుకొనుచున్నారు. గత ప్రభుత్వం హాయంలో కొన్ని సంవత్సరాలుగా ఎల్. పి సెట్ నిర్వహించకుండా హిందీ పండిట్ ట్రైనింగ్ కాలేజీలను మూసివేయడం జరిగింది దీనివల్ల ఎందరో విద్యార్థులు హిందీ పండిట్ ట్రైనింగ్ చేయకుండా నష్టపోయారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి త్వరలో ఎల్.పి సెట్ నిర్వహించి కాలేజీలను పున: ప్రారంభించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మాణయ్యతో సహా ఉపాధ్యాయులు లాలయ్య, విట్టల్, మై బలి, నర్సింలు, సంజీవ్ కుమార్, లక్ష్మీ నారాయణ మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో విలీనం అయిన గ్రామాల్లో, పట్టణంలో ఉపాధి హామీ పనులు కల్పించాలి

★ ఎన్నికల ముందు ప్రభుత్వ హామీ ప్రకారం పట్టణ ఉపాధి హామీ పథకాన్ని వెంటనే ప్రారంభించాలి
★ సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతి
★ మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేసి అమలయ్యేలా చూడాలి
★ సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్



**జహీరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్ )** మున్సిపల్ లో 5 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేశారు. పట్టణ ప్రాంతాలుగా పరిపాలనా హోదా మారినప్పటి కీ, ఈ గ్రామాల్లో నివసించే ప్రజల జీవన పరిస్థితులు మాత్రం మారలేదు. ఈ గ్రామాల్లో పెద్ద సంఖ్యలో వ్యవసాయ కూలీలు, భూమి లేని పేదలు, అసంఘటిత కార్మికులు, రోజు వారీ కూలీ పై ఆధారపడే కుటుంబాలే ఎక్కువగా ఉన్నారు. గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించిన అవకాశాలు కోల్పోయి, ఇప్పటికే పేదరికంలో ఉన్న కుటుంబాలకు అదనపు ఆర్థిక భారం ఏర్పడుతోందనీ, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం "అభయ హస్తం" మేనిఫెస్టోలో యంజిఎన్ ఆర్ ఇజిఏ ను 150 రోజుల హామీతో విస్తరిస్తా మని ఇచ్చిన మాట ప్రకారం పట్టణంలో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించాలని, ఇందుకు మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మాన్ చేయాలని, అమలు అయ్యేలా చూడాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ డిమాండ్ పై మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం "అభయ హస్తం" మేనిఫెస్టోలో యంజిఎన్ ఆర్ ఇజిఏ ను 150 రోజుల హామీతో విస్తరిస్తామని ఇచ్చిన మాట ప్రకారం పట్టణంలో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించాలని, కనీసం రోజుకు ₹350 వేతనం కల్పిస్తా మని, అలాగే పట్టణ ఉపాధి హామీ పథకం కింద 150 రోజుల హామీతో ఉపాధి కల్పిస్తా మని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అందువల్ల మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల, పట్టణంలో పేద కూలీలకు ఉపాధి కల్పించడం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలనీ సిపిఎం డిమాండ్ చేస్తుందని లేనట్లయితే ఆందోళన ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూవీ నాయకులు సలీమొద్దీన్, మూతబీర్, బక్కన్న, గ్రామస్తులు విశ్వనాథ్, శ్రీనివాస్, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట పీహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి)** చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, మందుల నిల్వలు, పరిశుభ్రత తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వైద్యులు, వైద్య సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై నమ్మకం కలిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అనంతరం కలెక్టర్ ప్రతిమా సింగ్ పాత్రికేయులతో మాట్లాడారు.

## పర్యావరణ హితం.. పిండితో గణపతి విగ్రహం..

★ శివ్వంపేట చిన్నారి ఆరాధ్య వినూత్న ఆలోచన




**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 15:** రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతుందనే ఆలోచనతో శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన ఓ చిన్నారి వినూత్నంగా గోధుమ పిండితో వినాయకుడి ప్రతిమను తయారు చేసి పూజించింది. మెదక్ జిల్లా నర్సాపూర్ (రావెల్లి) ఎంజేపీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన రాజీపేట ఆరాధ్య వినాయక చవితి సందర్భంగా గోధుమ పిండితో వినాయకుడి ప్రతిమతో పాటు ఎలుకను కూడా తయారు చేసింది. అనంతరం వాటికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించింది. పర్యావరణ పరిరక్షణపై చిన్న వయసులోనే అవగాహన పెంచుకుంటూ ఆరాధ్య చేస్తున్న వినూత్న ప్రయత్నాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. గతంలోనూ రాఖీ పౌర్ణమి సందర్భంగా పర్యావరణ హితం కోసం తన అన్నయ్య ఆదిత్యకు కట్టేందుకు డ్రైఫ్రూట్స్‌తో రాఖీని తయారు చేసి తన సృజనాత్మకతను చాటుకుంది. చిన్నారి ఆరాధ్య ఆలోచనను పలువురు అభినందిస్తూ, పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## కొండపాకలో రికార్డు స్థాయిలో వర్షం

★ 14.5 సెంటీమీటర్ల వర్షపాతం.. రైతుల కళ్లలో ఆనందం..



**కొండపాక, సెప్టెంబర్ 15: (ప్రజా జ్యోతి):-** సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలో సోమవారం తెల్లవారుజామున వరకు కురిసిన భారీ వర్షానికి రికార్డు స్థాయిలో 14.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వర్షాకాలం ముగింపు దశలో భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షానికి మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దుద్దేడా గ్రామంలోని నల్లచెరువు మత్తడి దుంకుతుండగా, మండలవ్యాప్తంగా పలు చెరువులు, కుంటల్లోకి భారీగా నీరు చేరుతోంది. దీంతో రైతుల్లో వేసంగి సాగుపై ఆశలు చిగురించాయి. మరో రెండు రోజుల పాటు ఇదే విధంగా వర్షాలు కురిస్తే చెరువులు, కుంటలు పూర్తిగా నిండే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. చెరువులు నిండితే వేసంగిలో పంటల సాగుకు నీటి ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొంటున్నారు. మరిన్ని వర్షాలు కురిసి పంటలకు అనుకూల పరిస్థితులు ఏర్పడాలని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ఒకే ఊరు ఒకే గణపతి

★ మట్టి గణపతిని పూజిస్తున్న గ్రామస్తులు ★ ఆదర్శంగా నిలుస్తున్న శంకరాయకుంట




**చిన్నకోడూరు, సెప్టెంబర్15, (ప్రజాజ్యోతి):-** కులమతాలకు అతీతంగా గ్రామస్తులంతా ఒక్కటై వినాయక చవితి సందర్భంగా ఒకే మట్టి వినాయకుడిని పూజిస్తున్న శంకరాయ కుంట గ్రామం ఆదర్శంగా నిలుస్తుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని ఏర్పాటు చేయటం ఎంతో సంతోషంగా ఉందంటూ శంకరాయకుంట గ్రామస్థులు చెపుతున్నారు. గ్రామంలో వాడకో గణపతి,వీధికో మండపం కాకుండా ఊరంతా కలిసి ఒక్క మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజలు చేస్తుండటం జిల్లాలోనే ఆ గ్రామం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మట్టి గణపతిని ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అదేవిధంగా కులమతాల కంటే మానవత్వం,ఐక్యతే ముఖ్యమని సర్పంచ్ మాకు మహేష్ తెలిపారు. ఊరంతాఒకే గణపతిని ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామస్తుల మధ్య ఉన్న ఐక్యతా భావంతో పాటు పరస్పర సహకారం ఏర్పడుతుందన్నారు. మన ఊరు మన వినాయకుడు మనందరి పండుగ అన్న భావనతో ప్రతి గ్రామంలో ప్రజలంతా ముందుకు రావాలని శంకరాయకుంట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండ

★ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కౌన్సిలర్ తునికి సురేష్



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి)** నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో సహాయపడుతుందని, 14వ వార్డ్ కౌన్సిలర్ తునికి సురేష్ అన్నారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 14వ వార్డు కు చెందిన చింతల స్రవంతి- మహేష్ లకు 99 వెల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా 14 వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్ మాట్లాడుతూ... పేట ఆపన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో బాధ పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

# పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి

★ ఎఫ్ఎల్ఎన్ లక్ష్య సాధనలో ముందుండాలి ★ నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

★ అక్కన్నపేటలో పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతిమా సింగ్






**మెదక్ (ప్రజాజ్యోతి)** పూర్వ ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లీటరసీ అండ్ నుమట ◌రేసీ ) లక్ష్యాల సాధనలో జిల్లా ముందంజలో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రామాయంపేట మండలం అక్కన్నపేటలోని ప్రీ-ప్రైమరీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, వసతులు తదితర అంశాలను ఆమె పరిశీలించి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభ్యాస స్థాయిని, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు పాఠాలను ఏ మేరకు అర్థం చేసుకుంటున్నారో తెలుసుకున్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి అదనపు సహాయం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రతతో పాటు నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. తనిఖీలో సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

★ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

★ చందాపూర్, లింగాపూర్ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి




**తొగుట, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తొగుట మండలంలోని చందాపూర్, లింగాపూర్ గ్రామాల్లో దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చందాపూర్ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన బస్ షెల్టర్, హైమాస్ట్ లైట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లింగాపూర్ గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన బస్ షెల్టర్లు, హైమాస్ట్ లైట్లు, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు సమకూర్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు,స్థానిక సర్పంచ్ చందా లావణ్య స్వామి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, తొగుట, రాంపూర్, లింగంపేట్ సర్పంచ్ లు శోభా కొండల్ రెడ్డి, రాంపురం రమేష్ , గొడుగు జయమ్మ నర్సింలు, జిల్లా జనరల్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అక్కం స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చందా సత్తయ్య, అన్సర్, నరసింహారెడ్డి, ఆత్మ డైరెక్టర్లు జీడిపల్లి స్వామి, ఉప సర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు అక్కారం సత్తయ్య, కుంభం బాల్ రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, నిరంజన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, బెజ్జనమైన అనిల్, భాస్కర్, దేవునురి పోచయ్య, శ్రీనాకర్ రెడ్డి, అత్మకూరి రాజు, బండారు రమేష్ గౌడ్, స్వామి గౌడ్, అనుముల స్వామి, కొమ్మేశ్ గౌడ్, యాదయ్య, రాములు, సోమగరి కొండల్ రెడ్డి, నవీన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాధునికి పూజలు

★ పూజల్లో పాల్గొన్న భక్తులు




**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి)** మొదటి ఆరాధ్య దైవమైన గణనాధునికి జై భవాని యూత్ ఆధ్వర్యంలో తొలి రోజు ఘనంగా పూజలు జరిగాయి. ప్రతి ఏటా సరస్వతి నగర్ 19వ వార్డులో కాలనీవాసులు వినాయకుడిని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగుతుంది. తొలిరోజులో భాగంగా గణనాధునికి మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అంతేకాకుండా కాలనీవాసులు కూడా చల్లగా ఉండి ఇంకా పైకి ఎదగాలని వారు గణనాధుని వేడుకున్నారు. పూజా కార్యక్రమంలో మహిళలు కిష్టమ్మగారి సుజాత , ధర్మకర్ చందన ,మంతురి లావణ్య ,జమాలపురి మీనా ,బొందేగొని రేఖా ,పావని , ధర్మాకర్ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధునికి పూజలు

★ కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

★ ఆకర్షంగా నిలిచిన చిన్నారుల నృత్యాలు ★ అన్నదానంలో పాల్గొన్న భక్తులు

**దుబ్బాక, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన భారీ గణనాథుని వద్ద మంగళవారం రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కత్తి కార్తీక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు వ్యక్తి కార్తిక మాట్లాడుతూ...అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని నవరాత్రి ఉత్సవంలో భాగంగా ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులతో దుబ్బాక ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించమన్నారు. అనంతరం చిన్నారులు వినాయక మండపంలో నృత్యాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కత్తి కార్తిక ఫౌండేషన్ సభ్యులు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.






## వైశ్యభవన్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**చేర్యాల, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో స్థానిక వైశ్యభవన్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి వేద పండితుల ఆధ్వర్యంలో దంపతులచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడంతో చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరులు కలుషితం కాకుండా ఉంటాయని తెలిపారు. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడంతో చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరులు కలుషితం కాకుండా ఉంటాయని తెలిపారు. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి పూజలు




వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, జిల్లా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సీసీ, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలి

**- బీజేపీ చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు దప్పు దత్తసాయి**



**ఉప్పల్,సెప్టెంబర్15, ప్రజా జ్యోతి :** తెలంగాణ విమోచన చరిత్రను భవిష్యత్ తరాలకు శాశ్వతంగా గుర్తుండేలా చేయడంతో పాటు, సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ చిలుకానగర్ డివిజన్ ఆధ్వర్యం లో మంగళవారం ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బీజేపీ చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు దప్పు దత్తసాయి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ విమోచన చరిత్రకు తగిన గుర్తింపు కల్పించడంతో పాటు, చరిత్రను శాశ్వతంగా భద్రపరిచేందుకు "తెలంగాణ సప్త సంకల్పాలు" అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు.

**వినతిపత్రంలోని ప్రధాన డిమాండ్లు :** సెప్టెంబర్ 17ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలి. హైదరాబాద్ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహాన్ని "స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్"గా ఏర్పాటు చేయాలి. తెలంగాణ విమోచన చరిత్రను ప్రతిబింబించేలా విమోచన మ్యూజియం లు, స్మృతి కేంద్రాలు,అమరవీరుల స్మారక స్థూపాలు ఏర్పాటు చేయాలి. తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా పొందుపరచాలి. విమోచన ఉద్యమానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలను అనుసంధానిస్తూ విమోచన పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలి. తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలు విమోచన చరిత్రకు సముచిత గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ దిశగా తెలంగాణ సప్త సంకల్పాలను అమలు చేయాలని బీజేపీ చిలుక నగర్ డివిజన్ అధ్యక్షులు దత్త సాయి అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శ్రీకాంత్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గోనె అంజయ్య, కావలి నరసింహ, డివిజన్ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ శివకుమార్, యువమోర్చా నాయకులు రాచకొండ శివకుమార్, కార్యదర్శి పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, బాలు, కార్తిక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- జండగూడెం సుదర్శన్ గౌడ్, బాతుక దేవేందర్ యాదవ్, ఎర్రవెల్లి నాగరాజు చారి**

**- హనుమాన్ దేవాలయంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తొలి పూజ అందుకున్న గణనాథుడు**



**కొత్తూరు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** సంప్రదాయబద్ధంగా మట్టి వినాయకుడిని పూజించి, ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జండగూడెం సుదర్శన్ గౌడ్,బాతుక దేవేందర్ యాదవ్, ఎర్రవెల్లి నాగరాజు చారి సూచించారు. కొత్తూరు మున్సిపాలిటీ మారుతి హనుమాన్ దేవాలయంలో గ్రామ పెద్దలు,పంతులు నాగరాజ్ శర్మ ఆధ్వర్యంలో 25 ఏళ్ల నుండి ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి.. నదులు,వృక్షాలు,పర్వతాలు, జీవరాశులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. తొలి పూజలందుకునే వినాయకుడి అర్చనలో ఉపయోగించే పత్రి,పుష్పాలు వృక్ష సంపదతో,ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్తులు బావుగారి అంజయ్య,వడ్ల దర్శన్,వడ్ల విష్ణు చారి,మాసుల లక్ష్మయ్య,మాసుల అంజయ్య,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,బండి కృష్ణ,వడ్ల బాలరాజ్,మల్లేష్,పిట్టల భీమయ్య,మాసుల శంకర్, మంగలి కృష్ణయ్య,మేకల కుమార్,యాదయ్య గౌడ్,మాసుల సురేందర్, లక్ష్మారెడ్డి,బ్యాంకు సురేష్, మేకల రాఘవేందర్ యాదవ్, బాలు,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.



## పసుపురంగులోకి మారుతున్న పత్తి ఆకులు




**- వర్షాభావంతో ఆందోళనలో పత్తి రైతులు**

**- పెట్టుబడులు పెరిగినా ఆశించిన స్థాయిలో దిగుబడులు లేవంటున్న రైతులు**

**బషీరాబాద్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో పత్తి రైతులు పంట పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సుమారు 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతు వడ్డే తిప్పయ్యకు చెందిన పత్తి చేనులో ఆకులు పసుపురంగులోకి మారడంతో పంట పరిస్థితిపై ఆందోళన చెందుతున్నారు.వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పత్తి పంటకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పత్తి మొక్కల ఆకులు రంగు మారడం, రాలిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు. అయితే పంటకు ఏర్పడిన సమస్యకు ఖచ్చితమైన కారణాన్ని వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి నిర్ధారించాల్సి ఉంది.

పత్తి సాగుకు ఎకరాకు సుమారు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి అవుతోందని రైతులు చెబుతున్నారు. పెట్టుబడులు పెరుగుతున్న సమయంలో వర్షాభావ పరిస్థితులు, పంటలో కనిపిస్తున్న మార్పులు దిగుబడిపై ప్రభావం చూపుతాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి, పత్తి ఆకులు పసుపురంగులోకి మారడానికి గల కారణాలను గుర్తించి తగిన సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

## ధర్మశాల వినాయక మండపంలో ఘనంగా తొలి పూజలు





**మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ప్రత్యేక పూజలు – భక్తుల రద్దీ**

**పరిగి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలోని ధర్మశాల వినాయక మండపంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహానికి తొలి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులతో పరిగి పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే పట్టణం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ పూజ కార్యక్రమం లో పాల్గొన్న పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు భక్తి, శ్రద్ధలతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అనంతరం భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ధర్మశాల కమిటీ సభ్యులు రవికుమార్ అరవింద్, నాగేష్, మాజీ కౌన్సిలర్ ఎ.కృష్ణ, మల్లేష్, జగన్, రాకేష్, నివాస్ ఆచారి, వాణి, రాధా తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎక్కడో దూరం నుంచి మిషన్ భగీరథ నీరు ఎందుకు?


**- పక్కనే కాగ్న నది.. చెక్‌డ్యామ్‌లలో నీటి నిల్వ**

**- తాగు, సాగునీటికి వినియోగించుకోవచ్చంటున్న స్థానికులు**

**- రూ.100 కోట్లతో సమగ్ర నీటి ప్రణాళిక చేపట్టాలని మండల ప్రజల కోరుతున్నారు.**

**బషీరాబాద్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో స్థానికంగా అందుబాటులో ఉన్న కాగ్న నది నీటిని వినియోగించుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. దూర ప్రాంతాల నుంచి మిషన్ భగీరథ ద్వారా నీటిని తీసుకువస్తున్నప్పటికీ, పలు గ్రామాల్లో సరఫరాకు సంబంధించిన ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.మండలానికి సమీపంలోనే కాగ్న నది ఉండటంతో పాటు పలు ప్రాంతాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్‌లలో ప్రస్తుతం నీరు నిల్వ ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నీటిని శుద్ధి చేసి తాగునీటి అవసరాలకు వినియోగించడంతో పాటు, సాధ్యమైన మేరకు సాగునీటి అవసరాలకు ఉపయోగించుకునే అవకాశాలను అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

జీవన్గి, గంగ్వార్, నవాంద్గి తదితర ప్రాంతాల మీదుగా కాగ్న నదిలో ప్రవహించే నీటిలో కొంత భాగం దిగువ ప్రాంతాలకు ప్రవహించి కర్ణాటక వైపు వెళ్తోందని స్థానికులు చెబుతున్నారు. ఈ నీటిని స్థానిక అవసరాలకు ఉపయోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తే మండల ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు.

బషీరాబాద్ మండలంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సుమారు రూ.100 కోట్లతో సమగ్ర నీటి నిల్వ, శుద్ధి, సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాగ్న నది నీటి లభ్యత, చెక్‌డ్యామ్‌ల సామర్థ్యం, తాగునీటి అవసరాలు, సాగునీటి వినియోగ సాధ్యాసాధ్యాలపై అధికారులు సాంకేతికంగా పరిశీలన చేయాలని కోరుతున్నారు.రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, ఈ అంశంపై దృష్టి సారించి మండలానికి శాశ్వత నీటి పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై కాగ్న నది నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించే అవకాశాలను చెక్ డ్యామ్ లో నీటి నిలువ పరిస్థితిని, అవసరమైన నిధులు అధికారులు గమనించి మండల ప్రజలకు తాగునీటికి సమస్య పరిష్కారం అయ్యేటట్లు చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### పడకల్‌లో సీపీఎం జెండా కూల్చివేతపై

## ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా



**- పడకల్ సర్పంచ్ భర్తపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**తలకొండపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు మంగళవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.మండలంలోని పడకల్ గ్రామంలో 30 ఏళ్లుగా ఉన్న సీపీఎం ఎర్ర జెండాను పడకల్ గ్రామ సర్పంచ్ డోకురి సునీత యొక్క భర్త డోకురి ప్రభాకర్ రెడ్డి తమ అనుచరులతో కలిసి జేసీబీతో కూల్చివేయడాన్ని నిరసిస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు.సిపిఎం పడకల్ శాఖ కార్యదర్శి జే. పెంటయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో,సీపీఎం మండల మాజీ కార్యదర్శి దుబ్బ చెన్నయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఎంపీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దుబ్బ చెన్నయ్య మాట్లాడుతూ...పడకల్ గ్రామంలో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా,రోడ్డుకు దూరంగా ఎవ్వరికి ఇబ్బంది లేకుండా 30 సంవత్సరాలుగా ఉన్న సీపీఎం ఎర్ర జెండాను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా,గ్రామసభ పెట్టకుండా,దండోరా వేయకుండా సర్పంచ్ సునీత భర్త డోకురు ప్రభాకర్ రెడ్డి,సెక్రెటరీ రమాదేవిలు కలిసి జేసీబీతో కూల్చివేశారు.ప్రజల కోసం,కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసే కార్మిక కర్షక జెండాను కూల్చడం దుర్మార్గం" అని మండిపడ్డారు.అంతేకాకుండా హరితహారం కింద నర్సరీ ద్వారా పెంచి ప్రతి కుటుంబానికి పంచిన మొక్కలు పెద్దగా మారి ఫలాలు ఇచ్చే నేపథ్యంలో వాటిని కూడా ధ్వంసం చేశారని ఆరోపించారు.ఉపాధి కోసం చిన్న చిన్న డబ్బాలు పెట్టుకొని రోడ్డుకు ఇరువైపులా జీవనం సాగిస్తున్న పేదల డబ్బాలను కూడా కూల్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు."33 శాతం మహిళా రిజర్వేషన్ కోసం పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను పాటించకుండా సర్పంచ్ గా గెలిచిన మహిళకు అధికారం ఇవ్వకుండా భర్త డోకూరు ప్రభాకర్ రెడ్డి 'నేనే సర్పంచ్' అంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ధ్వజమెత్తారు.గ్రామంలోని కొంతమందికి మద్యం తాగించి గ్రామంలో దాడులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.ఇలాంటి అన్యాయాలను,దౌర్జన్యాలను పోరాటాల ద్వారా ఎదుర్కొంటామని,వెంటనే సీపీఎం జెండాను పునరుద్ధరించాలని,లేకుంటే పడకల్ లో రిలే నిరాహార దీక్షలు చేపడతామని" హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.పర్వతాలు,సీహెచ్.మహేష్,సంగాయిపల్లి సిపిఎం కార్యదర్శి నాగరాజు,దిలీప్,నరేష్,గట్టు ఇప్పలపల్లి సిపిఎం కార్యదర్శి కొమ్ము చెన్నయ్య,జీ.దైవానందం,కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ ధర్నా

**రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి : కొప్పుల మహేష్ రెడ్డి**




**పరిగి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** విద్యుత్ కోతలను వెంటనే అరికట్టి రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ గండేడ్ మండలం సల్కర్‌పేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ నిరసనలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందేదని, ప్రస్తుతం తరచూ విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా పంటలకు నీరు అందక రైతులు నష్టపోతున్నారని అన్నారు. "కాంగ్రెస్‌కు ఓటు వేసి కరెంటు కష్టాలు కొనితెచ్చుకున్నాం" అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 24 గంటల విద్యుత్ అందిస్తామని చెప్పిన ప్రభుత్వం, కనీసం వ్యవసాయానికి అవసరమైన సమయంలో కూడా నిరంతర విద్యుత్ ఇవ్వలేకపోతోందని విమర్శించారు.

ప్రభుత్వ పాలనలో సమన్వయ లోపం, నిర్ణయాల్లో గందరగోళం కారణంగానే విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ఆ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలి..!



**నందిగామ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి) :** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో సోమవారం వినాయకునికి అంబేద్కర్ యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అందరిపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో రంగాపూర్ గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రతి రైతు ఇంట సంతోషం నిండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమాలు కడుమూరి సాయికుమార్, పవన్ కుమార్, నరసింహ, విజయ్, అజయ్, మహేందర్, వికాస్, కార్తీక్, విక్రమ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలి

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- మైలార్దేవుపల్లి బంగారు మైసమ్మ దేవాలయంలో వినాయక చవితి తొలి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** గణనాధుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి పరిధిలోని గణేష్ నగర్‌లో వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. బంగారు మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచ్చేసి ఘనంగా మొదటి పూజను నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గణనాథుడికి తొలి పూజలు ఆచరించి, ప్రత్యేక హారతి సమర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల విఘ్నాలన్నీ తొలగిపోయి, అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## రాయికల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు ఎద్దండి రమేష్

రాయికల్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ



అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మరియు మండల అభివృద్ధి అధికారి శ్రీ బింగి చిరంజీవి మండల రెవెన్యూ అధికారి శ్రీ నాగార్జున చేతుల మీదుగా ఇటిక్యాల జెడ్ పి హెచ్ ఎస్ లో పనిచేస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ ఎద్దండి రమేష్ అందుకున్నారు. గత 21 సంవత్సరాలుగా విద్యారంగంలో నిరంతరం చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలియజేశారు. మంగళవారం ఈ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. విద్యావంతులు, ఉపాధ్యాయులు శ్రీ పొన్నం రమేష్ గారు, గాజంగి రాజేశం, కుంభాల శ్రీనివాస్, రెడ్డి కన్నవేణి మల్లారెడ్డి, డాక్టర్ పడాల తిరుపతి, శ్రీ కొల్లూరి రాజేందర్, రాజేశం, ముఖ్యర శేఖర్, మహేశ్వర శర్మ, సతీష్ అభయ్ రాజ్, దాసరి రామస్వామి, కృష్ణ హరి, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, పుర్రె శ్రీధర్ తదితరులు రమేష్ ను అభినందించారు.

## జేఎన్టీయూలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

కొడిమ్యాల,సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని సోమవారం ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. నరసింహ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.






శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సాంకేతిక అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. విశ్వేశ్వరయ్య రూపొందించిన ఆటోమేటిక్ ఫ్లడ్‌గేట్లను ప్రస్తావిస్తూ.. నేటి విద్యార్థులు సృజనాత్మకత, నూతన సాంకేతికతను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తోటి గ్రామీణ వైద్యుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

కొడిమ్యాల, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఎండపల్లి మండలం గుల్లపేటకు చెందిన ఆర్ఎంపీ



వైద్యుడు జగన్ కుటుంబానికి కొడిమ్యాల మండలానికి చెందిన తోటి గ్రామీణ వైద్యులు అండగా నిలిచారు. జగన్ మృతిచెందిన విషయం తెలుసుకున్న తోటి వైద్యులు తమ వంతు సహాయంగా రూ.16 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించి ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో తోటి వైద్యులు అందించిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



చొప్పదండి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన నాగరాజు(33)అనే వ్యక్తి సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు. తన కుమారుడు నాగరాజు కారు డ్రైవర్ గా పనిచేస్తుంటాడని, 2016లో తన భార్యతో విడాకులు కావడం, రెండో వివాహం చేసుకున్న విడాకులు కావడం తో మద్యానికి బానిస అయ్యాడని మృతుని తండ్రి గంగయ్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామీణ పేదల గూడు గోడు ఎప్పటికి ?

**స్థలం లేని పేదల సొంతింటి కల నెరవేరేనా ?**

**హామీలు అమలు జరిగేనా ?.. పేదల గూడు గోడు తీరేనా ?**

**అసంపూర్తి ఇళ్లకు మోక్షమెప్పుడు..**

**స్థలం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు అందని ద్రాక్షేనా ?**

**ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్న ఇల్లు స్థలం లేని పేదలు,**

ఎండపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి: మండలంలో కొన్ని గ్రామాల్లో ప్రభుత్వాలు మారుతున్నా.. పేదల సొంతింటి కల మాత్రం సాకారం కావడం లేదు. ఎన్నికల సమయంలో పేదలకు సొంత గూడు కల్పిస్తామని హామీలు ఇస్తున్న పాలకులు.. ఆ తర్వాత అమలులో మాత్రం ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక నిరుపేద కుటుంబాలు ఏళ్ల తరబడి అద్దె ఇళ్లు, రేకుల షెడ్లలో జీవనం సాగిస్తున్నారు,

**గత పథకాల ఇళ్లకు గ్రహణం:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు చేపట్టిన పనుల్లో కొన్ని మధ్యలోనే నిలిచిపోయాయి. గోడలు నిర్మించి పైకప్పులు లేకపోవడం, పైకప్పులు వేసినా తలుపులు, కిటికీలు వంటి పనులు పూర్తికాకపోవడం వంటి కారణాలతో ఇళ్లు అసంపూర్తిగా మిగిలాయి. ఏళ్లు గడుస్తున్నా వాటి నిర్మాణం పూర్తికాక లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఖర్చు చేసిన ప్రజాధనం వృథా కాకుండా అసంపూర్తి ఇళ్లను గుర్తించి పూర్తి చేయాల్సిన



అవసరం ఉంది.

**ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు:**

ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లోకి రావడంతో ఇల్లు లేని పేదల్లో ఆశలు చిగురించాయి. అయితే సొంత స్థలం ఉన్న అర్హులకు ఇళ్లు మంజూరు చేసే విధానం కొనసాగితే.. ఇంటి స్థలం కూడా లేని నిరుపేదల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది. స్థలాల ధరలు పెరగడంతో కూలి, చిన్నచిన్న పనులపై ఆధారపడే కుటుంబాలు సొంతంగా స్థలం కొనుగోలు చేసుకోలేని పరిస్థితి నెలకొంది.

**అద్దె భారంతో అవస్థలు:**

సొంత ఇల్లు లేకపోవడంతో పేద కుటుంబాలకు ప్రతి నెలా అద్దె చెల్లింపు భారంగా మారుతోంది. కొందరు రేకుల షెడ్లలో, మరికొందరు బంధువుల ఇళ్లలో తాత్కాలికంగా కాలం వెళ్లదీస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, అత్యంత పేద కుటుంబాలకు ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది.

**స్థలం లేనివారికీ అవకాశం:**

ఇంటి స్థలం లేకపోవడం పేదల తప్పు కాదని, ఆర్థిక స్తోమత లేకపోవడమే ప్రధాన కారణమని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నచోట అర్హులను గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించి, అనంతరం ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. స్థలం, ఇల్లు రెండూ లేని కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అసంపూర్తి ఇళ్ల సంగతేంటి?**

గతంలో మంజూరై నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో ఆగిపోయిన ఇళ్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. లబ్ధిదారుల వివరాలతో సమగ్ర సర్వే నిర్వహించి, మిగిలిన పనులకు అవసరమైన నిధులు కేటాయించి ఇళ్లను పూర్తి చేస్తే ఇప్పటికే ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఉపశమనం లభిస్తుంది.

**హామీలు కాదు.. కార్యాచరణ కావాలి:**

పేదల సంక్షేమమే ధ్యేయమని చెబుతున్న ప్రభుత్వం..స్థలం, ఇల్లు రెండూ లేని కుటుంబాల విషయంలో స్పష్టమైన విధానం ప్రకటించాల్సిన అవసరం ఉంది.స్థలం లేని అర్హులను గుర్తించడం, ప్రభుత్వ భూముల్లో ఇంటి స్థలాలు కేటాయించడం,



గత పథకాలలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయడం వంటి చర్యలు చేపట్టాలని, కోరుతున్నారు అలాగే అసంపూర్తి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చెట్లు చేమలతో నిండుకొని చెడు కార్యకలాపాలు చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు ,కాగా సొంత గూడు కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల ఆశలు ఈసారైనా నెరవేరుతాయా,స్థలం లేని కుటుంబాలకు ఇంటి స్థలం కల్పించి ఇందిరమ్మ ఇళ్లకు అవకాశం కల్పిస్తారా లేక గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు మోక్షం కల్పిస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

## వినాయకుడి ఆశీస్సులతో ప్రజలకు సుఖసంతోషాలు కలగాలి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### శరవేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

### భీమేశ్వరాలయంలో విప్ ప్రత్యేక పూజలు

వేములవాడ,సెప్టెంబర్,14:ప్రజాజ్యోతి. వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ స్థానిక భీమేశ్వర స్వామి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఈవో ఎల్. రమాదేవి, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. భీమేశ్వర స్వామికి అభిషేకాలు చేసిన అనంతరం ప్రాంగణంలోని వినాయకుడికి ప్రత్యేక పూజలు జరిపారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, ప్రాజెక్టులు నిండాలని, రైతులకు మేలు జరగాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి స్వామివారి ఆశీస్సులు ఉండి, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందాలని ప్రార్థించారు. వేములవాడ



రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో చేపట్టిన రూ.250 కోట్ల అభివృద్ధి పనుల్లో ఇప్పటికే 55 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన రూ.99.40 కోట్ల నిధులకు సంబంధించి టెండర్ ప్రక్రియ సాగుతోందని, మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు, భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోచెట్టిపల్లిలో శ్రీ గణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్య వర్గం ఏకగ్రీవ ఎన్నిక

వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి. పోచెట్టిపల్లి: శ్రీ గణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ (మున్నూరు కాపు యువత) నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధి, యువత సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు సభ్యులు తెలిపారు.

నూతన అధ్యక్షుడిగా గోపు రమేష్, ఉపాధ్యక్షుడిగా సుంక మధు, ప్రధాన కార్యదర్శిగా గోపు మధు, కోశాధికారిగా సాగర్ల నరేష్, కార్యదర్శిగా అయిల్ల శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులుగా సాగర్ల సతీశ్, గోపు విజయ్ కుమార్లను నియమించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు. సంఘం ఐక్యతను కాపాడుతూ యువతను చైతన్యపరిచి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తామని నూతన



కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

# అభివృద్ధికి అందరూ సహకరించాలి

### పెద్దపల్లి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతాం

### రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం: ప్రభుత్వ ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి: పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రధాన రహదారి విస్తరణ, సుందరీకరణ పనులకు ప్రజలు,



వ్యాపారులు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కోరారు. మంగళవారం జెండా చౌరస్తా నుంచి మసీదు చౌరస్తా వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణంతో పాటు ఇరువైపులా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని విజయరమణ రావు తెలిపారు. బుధవారం నుంచి డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని, వినాయక నిమజ్జనం లోపు పనుల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. రోడ్డు 80 అడుగుల వెడల్పు ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రజలు, వ్యాపారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని 55 అడుగులకు పరిమితం చేశామని ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా నిర్మించే రహదారి పెద్దపల్లి పట్టణానికి తలమానికంగా నిలుస్తుందని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జెండా చౌరస్తాకు షాపింగ్ కోసం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొంటూ, రోడ్డు విస్తరణ పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌రావుపేట పాఠశాలలో యూనిఫామ్స్, షూస్ పంపిణీ

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత స్కూల్ యూనిఫామ్స్, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని మోహన్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫామ్స్, షూస్‌ను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన



సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌రావు, ఉప సర్పంచ్ జాన వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి, వార్డు సభ్యులు బొలిశెట్టి రాజేందర్, జాన శ్రీనివాస్, ద్యావనపెల్లి అక్కవ్వ, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వినాయక పూజ

### కుటుంబ సమేతంగా పాల్గొన్న చైర్మన్ పుల్కం రాజు,కౌన్సిలర్లు

వేములవాడ,సెప్టెంబర్,15:ప్రజాజ్యోతి. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ





పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, చేపట్టే ప్రతి పనిలో విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ప్రార్థించినట్లు తెలిపారు. పాడిపంటలు సకాలంలో పండి రైతులకు, ప్రజలకు లాభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని చైర్మన్ పుల్కం రాజు కోరారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, తోట రాజు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సుకుమార్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

● ఆటపాటలతో అలరించిన చిన్నారులు





**సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లో గల నారాయణ స్కూల్ లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆటపాటలతో నృత్యాలతో దైవభక్తిని చాటుకున్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ఉత్సాహంగా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏజీఎం రామ్ కి విద్యార్థులు, ఉపాధ్యాయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పిల్లలు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి గారు మాట్లాడుతూ, మన పండుగలు ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సంతోషం, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. పండుగల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి, వారు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణం భక్తి, ఆనందంతో నిండిపోయింది. విద్యార్థుల ఉత్సాహభరితమైన ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ క్రాంతి,కోఆర్డినేటర్లు ప్రవీణ్, వినోద లక్ష్మి, నీలిమ, ఉపాధ్యాయులు, చిన్నారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి: మువ్వా



**సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)** గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ,వార్డు ప్రజలతో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు జరుపుకునే గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఈ నవరాత్రులు జాగ్రత్తలు పాటించి, భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకోవాలని, నిమజ్జనం రోజు ప్రతి ఒక్కరూ నియమ, నిబంధనలు పాటిస్తూ,ఎక్కడ తొందరపడకుండా, పరస్పర అంగీకారంతో నిమజ్జనం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు)భక్తులు వార్డు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పండుగ పూట విషాదం. కూసుమంచిలో ట్రాక్టర్ - బైక్ ఢీ

● ఒకరు మృతి. బాలికకు తీవ్ర గాయాలు





**పాలేరు ఆర్.సీ 15 ప్రజా జ్యోతి** పండుగ పూట కూసుమంచి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, బైక్‌పై ఉన్న బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని పాత పోస్టాఫీస్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పోచారం గ్రామానికి చెందిన చట్టు శ్రీను(40) బైక్‌పై వెళ్తుండగా పాత పోస్టాఫీస్ సమీపంలో ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీను తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఆయనతో పాటు బైక్‌పై ఉన్న చిన్న కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న కూసుమంచి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు శ్రీనుకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీను మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలను పోలీసులు విచారిస్తున్నారు.

## బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

### రావులపల్లి రాంప్రసాద్





**చర్ల, సెప్టెంబర్ 15 :(ప్రజా జ్యోతి):** చర్ల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇన్‌చార్జ్ మనే రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై నిరసన కార్యక్రమాలను చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లో ఇసుక లారీల కారణంగా జరుగుతున్న ప్రమాదాలపై ప్రజల తరఫున పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే తాలిపేరు నీటితో కాలువలను నింపడం, భద్రాచలం నుంచి చర్ల వరకు రహదారి పనులను వేగవంతం చేయడం వంటి ప్రజా సమస్యలపై పంచాయతీల వారీగా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి పార్టీని మరింతగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో-కన్వీనర్ ఐనవోలు పవన్, సీనియర్ నాయకులు ఎస్‌డీ అజీజ్, యడ్ల రామదాసు, కాకి అనిల్, కుప్పాల నిరంజన్, తోటపల్లి మాధవరావు, గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎన్నమూరి సృజన్, గాదంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, ఎస్కే షాదిక్, కారం కన్నారావు, అలవాల కృష్ణ, కనుక వీరభద్రం, వేములవాడ కృష్ణతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల పక్కదారి..పడుతున్న పాలు, కోడిగుడ్లు

● కుళ్ళిన కోడిగుడ్లతో పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం!

● అధికారుల నిర్లక్ష్య వైఖరిపై విమర్శల జోరు ● బాధ్యులైన సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పేద చిన్నారులు, గర్భిణులు,బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారించి,ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్‌వాడీ వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యం, అక్రమాలు,పర్యవేక్షణా లోపంతో దారితప్పుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తున్న కోడిగుడ్లు, పాలు, ఇతర పౌష్టికాహారం అర్హులకు అందకుండా పక్కదారి పడుతుండటం, కొన్ని ప్రాంతాల్లో నిల్వ ఉండి కుళ్ళిపోయిన కోడిగుడ్లనే చిన్నారులకు వడ్డిస్తుండటం అత్యంత విచారకరం, శోచనీయం.పసిపిల్లల నోరు కొడుతూ, వారి ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులపై, నిద్రమత్తులో ఉన్న సంబంధిత అధికారులపై ప్రజల నుండి తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యమైన సమస్యలు, వాస్తవాలు,కుళ్ళిన కోడిగుడ్ల సరఫరా

**పసిపిల్లల ప్రాణాలకు ముప్పు:**

అనేక అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించాల్సిన కోడిగుడ్లు కుళ్ళిపోయి,దుర్గంధం వెదజల్లుతూ దర్శనమిస్తున్నాయి. ఇలాంటి నిల్వ ఆహారాన్ని తినడం వల్ల పసిపిల్లలు డయేరియా,వాంతులు,కడుపునొప్పి వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

**పక్కదారి పడుతున్న పాలు, కోడిగుడ్లు:**

కేంద్రాలకు వచ్చే నాణ్యమైన కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు లబ్ధిదారులకు అరకొరగా మాత్రమే అందుతున్నాయి.సగానికి పైగా పౌష్టికాహారం బయటి మార్కెట్లకు, అక్రమార్కుల చేతుల్లోకి తరలిపోతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పర్యవేక్షణ కరువై... అధికారులు ఎక్కడ?**

అంగన్‌వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సిన ఐసీడీఎస్ సూపర్వైజర్లు,ప్రాజెక్టు అధికారులు క్షేత్రస్థాయికి రాకపోవడం వల్లనే ఈ నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమవ్వడం వల్ల కేంద్రాల నిర్వహణ పూర్తిగా ఆగమైపోతోంది.

**ఆగమైపోతున్న అంగన్‌వాడీ వ్యవస్థ:**

ప్రభుత్వం కోట్లాది రూపాయల బడ్జెట్ కేటాయిస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో సిబ్బంది స్వార్థం మరియు బాధ్యతారాహిత్యం వల్ల పథకం అసలు లక్ష్యం దెబ్బతింటోంది. పేద కుటుంబాల పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం కాగితాల్లో తప్ప ప్రత్యక్షంగా కనిపించడం లేదు.

**తక్షణ తనిఖీలు చేపట్టాలి:**

అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్నతాధికారులు తక్షణమే ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. నిల్వ ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించాలి.

**బాధ్యులపై కఠిన చర్యలు:**

కుళ్ళిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్న సప్లైయర్‌లపై,ఆహారాన్ని పక్కదారి పట్టిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,ఆయాల పై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి,ఉద్యోగాల నుండి సస్పెండ్ చేయాలి.

**అధికారుల బాధ్యత నిర్ణయించాలి**

విధుల్లో నిర్లక్ష్యం వహించి,కేంద్రాలను సరిగ్గా పర్యవేక్షించని సీడీపీఓ,సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి,శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

బయోమెట్రిక్, డిజిటల్ **పర్యవేక్షణ:**

ప్రతిరోజూ కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్యకు అనుగుణంగా పాలు, కోడిగుడ్ల పంపిణీ పకడ్బందీగా అమలు చేయాలి.లేదంటే పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల వద్ద ధర్నా చేయాల్సి వస్తుందని అన్నారు.

## 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

● అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య



**పాలేరు ఆర్సి సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి** అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాలుగో మహాసభలు ఖమ్మం పట్టణంలో ఈనెల 28.29. 30 లో జరగబోతున్నాయి. ఈ సభలను విజయవంతం చేయాలని కూసుమంచి మండల కేంద్రాల్లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలి సంఘం కూసుమంచి మండల అధ్యక్షులు మాతంగి రామస్వామి అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకన్న, అఖిలభారత రైతుకూలి సంఘం కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం తీవ్ర సంక్షో బం లోకి నెట్టి వేస్తున్న సందర్భంలో ఖమ్మంలో జరుగుతున్నటువంటి మహాసభలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్యంగా మోడీ అధికారంలోకి రాకముందు రైతులకు స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తూ సీటు ప్లస్ 50 ప్రాతిపదికన మద్దతు ధర చెల్లిస్తామని తద్వారా 2022 కల్లా రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి అధికారాలకు వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నం చేస్తూ విద్యుత్ సవరణ బిల్లును మరియు మూడు వ్యవసాయనల్ల చట్టాలను తీసుకువచ్చాడు. అదేవిధంగా రైతాంగ పంటలు కొనకుండా. కరెంటు మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా దివాలా తీయించే కుట్రకు వ్యతిరేకంగా ఢిల్లీలో 13 నెలలు రైతులు ఉద్యమిస్తే పార్లమెంటు సాక్షిగా నరేంద్ర మోడీ వాటిని వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చి మరల దొడ్డిదారిలో అవే చట్టాలని తీసుకొచ్చి ప్రయత్నం చేస్తా ఉన్నాడు. రైతుల ఆదాయం పెరగకపోగా తగ్గిపోయిందని మండిపడ్డారు. అమెరికా యూరోప్ దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య అసమాన ఒప్పందం చే సుకొని భారతీయ రైతుల నోట్లో కొట్టుతున్నాడని ఇలాంటి సందర్భంలో మోడీ వ్యతిరేకంగా ఈనెల 28న ఖమ్మం ఎస్.ఆర్ అండ్ బిజీ ఎన్నార్ కాలేజీలో జరిగేటువంటి భారీ బహిరంగ సభలో రైతులు కూలీలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## భూ భారతి రీ-సర్వే వేగవంతం

● అనంతారంలో రెవెన్యూ రీ-సర్వే పనులను పరిశీలన

● భూ వివరాల నమోదులో నిర్లక్ష్యం వద్దు ● అధికారులకు అదేశించిన జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెవెన్యూ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ-సర్వే పనులు మణుగూరు మండలంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మణుగూరు మండలం అనంతారం గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనులను భద్రాద్రి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.క్షేత్రస్థాయికి వెళ్లి సర్వే పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. భూముల హద్దుల గుర్తింపు, డ్రోన్ ద్వారా సేకరిస్తున్న వివరాలు, పాత రికార్డులతో అనుసంధానం, రైతుల నుండి తీసుకుంటున్న వివరాల నమోదు ప్రక్రియపై అధికారులను ఆరా తీశారు.ఈ సర్వే భవిష్యత్తులో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఉండాలని, అందుకే ప్రతి సర్వే నంబర్ ను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, వారికి సర్వే ప్రాముఖ్యతను వివరించి రైతుల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ నరేష్, సర్వేయర్ నరేష్, ఆర్ఐ రమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కానపల్లి బిచిన్న బండి రేవు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

● అర్హులైన వారికి ప్రభుత్వ ఫలాలు అందేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

● విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన ఎంపీడీవోకు మెమో జారీ! ● ఆర్ఐపై చర్యలు: జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి)** దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, భూముల విస్తీర్ణం, ఎంజాయర్ల వివరాలు, పాత రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి కొలతలు, రీ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత రికార్డులు, మ్యాప్‌లు, కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు. సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా, వారి సంఖ్య, భూ వివరాలు, పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి, రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్ఐను ప్రశ్నించారు. అయితే ఆర్ఐ సరైన వివరాలను, ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ రికార్డులు, సర్వే వివరాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 5 గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా, 3 గ్రామాల్లో గ్రామసభలు పూర్తయ్యాయని, లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య, వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ చంద్రను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సరైన సమాచారం అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి, 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు. ఈ పర్యటనలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ చంద్ర, ఆర్ఐ, సర్వే అధికారులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే కాంగ్రెస్ ధ్యేయం

### తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కర్నాల శైలజ

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ) అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులందరికీ తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కర్నాల శైలజ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కల్పిస్తూ, వారి హక్కులు, భద్రత మరియు సమాన అవకాశాల కోసం



నిరంతరం పోరాడుతున్న గొప్ప వేదిక మహిళా కాంగ్రెస్ అని కొనియాడారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు మహిళల గొంతుకగా నిలుస్తున్న ఈ సంస్థలో పనిచేయడం తనకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా, రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణల సమర్థవంతమైన నాయకత్వంలో క్షేత్రస్థాయిలో మహిళల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. ప్రధాన డిమాండ్లు & ధ్యేయాలు: 33% రిజర్వేషన్లు: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలి. న్యాయం కోసం పోరాటం: మహిళలపై జరుగుతున్న హింస, వివక్ష మరియు అన్యాయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడతాం. సమగ్ర అభివృద్ధి: విద్య, ఆరోగ్యం, ఉపాధి, భద్రత మరియు ఆర్థిక స్వావలంబనతోపాటు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం లభించేవరకు విశ్రమించేది లేదు. మహిళల అభ్యున్నతే దేశాభివృద్ధికి పునాది అని, ప్రతి మహిళ గౌరవంగా, స్వతంత్రంగా జీవించే సమసమాజ నిర్మాణమే మహిళా కాంగ్రెస్ లక్ష్యమని శైలజ స్పష్టం చేశారు.

## రేవంత్ పాలనతో రౌడీ రాజ్యం

మొదటిపేజీ తరువాయి..

గుండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉ



దయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిగత సిబ్బందిపై పోలీస్ స్టేషన్‌లో దాడి జరిగిందన్న ఆరోపణలను హైదరాబాద్‌లోని సైఫాబాద్ పోలీసులు ఖండించారు. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని వారు స్పష్టం చేశారు. కేటీఆర్ పీఆర్ఓ మహేశ్, పీఏ మహేందర్‌లపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ఇంటరాగేషన్ గదిలో మాస్కులు ధరించిన కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ లీగల్ టీమ్ సభ్యులు గట్టిగా నిలదీయడంతో సదరు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారని ఆయన వెల్లడించారు. ఈ ఘటనపై కేటీఆర్ సైతం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో 'రౌడీలు, గూండాల రాజ్యం' నడుస్తోందని విమర్శించారు. ఈ అమానుష దాడిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే, ఈ ఆరోపణలను సైఫాబాద్ పోలీసులు పూర్తిగా తోసిపుచ్చారు. అసలు ఏం జరిగిందనే అంశంపై స్పష్టత ఇస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. గణేశ్ మండపం వద్ద డీజే నిర్వహణకు అనుమతి కోరుతూ కొందరు యువకులు స్టేషన్‌కు వచ్చారని వెల్లడించారు. అయితే, అసెంబ్లీ సమీపంలో న్యూసెన్స్ సృష్టించిన కేసులో అదుపులో ఉన్నవారిని కూర్చోబెట్టి మాట్లాడుతున్నారని వారు వాగ్వాదానికి దిగారని పేర్కొన్నారు. వెంటనే తాము ఆ యువకులను అక్కడి నుంచి పంపించివేశామని, పోలీసుల సమక్షంలో దాడి జరిగిందన్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు.

## మావోయిస్టు నక్కా సుశీల రాణి లొంగుబాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదంలో అత్యంత కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకురాలు, డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి (అలియాస్ లత/లలిత/రేలా/జ్యోతి) లొంగిపోయారు. నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఎదుట ఆమె మంగళవారం అధికారికంగా లొంగిపోయారు. సుశీల సరెండర్‌తో మావోయిస్టుల పునర్నిర్మాణ సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, ఇది రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద పతనానికి ముగింపు దశగా నిలిచిందని పోలీసులు అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో 2026 సంవత్సరం తెలంగాణ పోలీసు శాఖ పోరాటంలో ఒక కీలక మలుపుగా మారింది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (రా×దీ), గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల సమన్వయంతో సాగించిన వ్యూహాత్మక చర్యల వల్ల ఈ ఏడాది ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో మొత్తం 266 మంది అజ్ఞాత మావోలు హింసామార్గాన్ని వీడి లొంగిపోయారు. ఈ ఏడాది లొంగిపోయిన వారిలో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 25 మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు/సభ్యులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరితో పాటు 94 మంది ఏరియా కమిటీ సభ్యులు, 131 మంది సాధారణ మావోయిస్టులు లొంగిపోవడంతో పార్టీ నెట్‌వర్క్ అగ్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పూర్తిగా ఛిన్నాభిన్నమైందని వెల్లడించారు.

# శరవేగంగా ఆదిలాబాద్ ఎ యిర్ పోర్ట్ పనులు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తోపాటు మొత్తం ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వ ప్నమైన ఆదిలాబాద్



విమా నా శ్రయం ఏర్పాటు శర వే గంగా అడుగులు పడుతు న్నాయి, వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా ఎంతో ప్రా ధాన్యత కలిగిన ఈ ప్రాంతం లో జాయింట్ యూజర్ ఎ యిర్ ఫీల్డ్ ప్రాజెక్టును అతి త్వర లో పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వే గవంతం చేసింది. న్యూఢిల్లీ లో తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమా న యాన మంత్రి కె.రామ్మో హన్ నాయుడుతో కలిసి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, ని ర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష లో ఈ ప్రాజెక్టుపై ప లు కీలక నిర్ణయాలు తీసు కున్నారు.

**ప్రాజెక్టుకు నోడల్ ఆఫీసర్ల నియామకం:**

ప్రాజెక్టు పురోగతిని వేగవం తం చేసేందు కు రక్షణశాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే వారంలోగా ఒ క్కో నోడల్ ఆఫీసర్ ను ని యమించాలని నిర్ణయించా రు. జాయింట్ యూజర్ ఎ యిర్‌ఫీల్డ్‌కు సంబంధించిన డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూ ప కల్పన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. ఉత్తర తెలంగాణలో పౌర విమా న యాన సౌకర్యాలు పెంచడం తో పాటు దేశ రక్షణ సామ ర్థ్యాలను బలో పేతం చేసేం దుకు ఆదిలాబాద్ వ్యూహా త్మకంగా అత్యంత కీలకమ ని, దీని అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని రక్ష ణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు.

**అదనంగా 1,500 ఎకరాల భూమి సేకరణ:**

ఈ విమానాశ్రయం కోసం 2.75 కిలోమీటర్ల రన్‌వే ని ర్మించనున్నారు. ఐఏఎఫ్ వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా తెలంగాణ ప్రభుత్వం మరో 1,500 ఎక రాల భూమిని సేకరించ నుం ది. ఇక్కడ ట్రైనర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, హ్యాంగర్స్, ట్రైనింగ్ అండ్



మెయింటెనెన్స్ సదు పాయాలతో పాటు... ఎ యిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇం డియా ఆధ్వర్యంలో ఆధుని క సివిల్ టెర్మినల్, 'మెయిం టె నెన్స్ అండ్ రిపేర్ ఆపరే షన్స్'ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నారు. ఏళ్ల నిరీక్ష ణ తుది దశకు చేరిందని, ఈ ప్రాజెక్టుతో ఉత్తర తెలం గాణ రూపురేఖ లు మార నున్నాయని కిషన్ రెడ్డి స్ప ష్టం చేశారు.



# నగర పునర్నిర్మాణంలో భాగస్వాములు కండి

మొదటిపేజీ తరువాయి..

పునరుద్ధరించామని వివరించారు. హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై సిద్ధం చేసిన ప్రణాళికలను రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. మూసీ నది వెంట నైట్ ఎకానమీ కార్యకలాపాల దిశగా తీర్చిదిద్దుతున్న విషయాలను తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో సహకారం కావాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్టు వివరించారు. ఈ ఏడాది డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సమ్మిట్‌కు 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ప్రిన్స్ ఆగా ఖాన్ అడిగి తెలుసుకున్నారు. 30,000 ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, అంతర్జాతీయ విమానాశ్రయానికి 20 నిమిషాల దూరంలో నిర్మించే ఈ సిటీ నెట్ జీరో సిటీగా ఉండబోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీ ఉంటుందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామని, అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-5కు వివరించారు.

## హైదరాబాద్‌లో కొత్త బస్ టెర్మినళ్లు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేసే టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, హైదరాబాద్‌కు వచ్చే అంతర్‌జిల్లా బస్సులు కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి ప్రయాణికులను నగరంలోని వివిధ ప్రాంతాలకు తరలించే విధంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. టెర్మినల్స్ నుంచి ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను సమన్వయం చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. దీంతో నగరంలోకి వచ్చే ప్రయాణికులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రజా రవాణా అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ బస్సులు ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం, రాత్రి సమయాల్లో రోడ్లపైకి పెద్ద సంఖ్యలో రావడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు కాలుష్యం కూడా పెరుగుతోందని మంత్రి తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రైవేట్ బస్సులను కూడా నిర్దేశిత బస్ టెర్మినల్స్ ద్వారా నిర్వహించే విధానంపై ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. అవసరమైన నిబంధనల మేరకు యూజర్ ఛార్జీలు వసూలు చేస్తూ టెర్మినల్స్‌ను వినియోగించుకునే విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు, ఆర్టీసీ దూరప్రాంత బస్సులు నగరంలోని రద్దీ ప్రాంతాల్లోకి ప్రవేశించకుండా టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధానం అమలులోకి వస్తే నగర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గాజులరామారం ప్రాంతంలో సుమారు 100 ఎకరాలు, శంషాబాద్ వైపు సుమారు 150 ఎకరాల భూమిని బస్ టెర్మినల్ అవసరాలకు కేటాయించే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని టెర్మినల్స్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు, ప్రయాణికులకు వేచి ఉండే ప్రదేశాలు, పార్కింగ్, కనెక్టివిటీ తదితర సౌకర్యాలను కల్పించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రానున్న 2,200 ఎలక్ట్రిక్ బస్సులను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు మంత్రి తెలిపారు. కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాలకు మెరుగైన సిటీ బస్ కనెక్టివిటీ కల్పించడంతో పాటు, బస్ టెర్మినల్స్ నుంచి నగరంలోని ప్రతి ప్రాంతానికి ప్రయాణికులు సులభంగా చేరుకునేలా రూట్లను రూపొందించనున్నట్లు తెలిపారు. టెర్మినల్ ఆధారిత ప్రజా రవాణా వ్యవస్థతో నగరంలోకి వచ్చే బస్సుల సంఖ్యను నియంత్రించడంతో పాటు, ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ప్రజా రవాణా మార్గాలను అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నగరంలోకి వచ్చే దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి సిటీ బస్సులు, మెట్రో, ఎంఎంటీఎస్ ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే విధానం వల్ల నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వాహన కాలుష్యం కూడా తగ్గుతుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌ను మరింత సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## తెలంగాణ మరో బంగ్లాదేశ్ కాబోతోంది..

మొదటిపేజీ తరువాయి..

బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసిపోయి.. తెలంగాణ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అసెంబ్లీలో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం, కాంగ్రెస్‌లో సీఎం పదవిపై నెలకొన్న పోటీ వంటి అంశాలపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ మొదలైందని కరీంనగర్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ ఆరోపించారు. అసెంబ్లీలో ఆయా నేతలు వ్యవహరిస్తున్న తీరును గమనిస్తే ఈ పోటీ స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం సక్రమంగా పనిచేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక అర్హతను కోల్పోయాయని బండి సంజయ్ విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలు డ్రామా ఆర్టిస్టుల్లా వ్యవహరిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఆడించే స్థాయికి చేరిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై బీఆర్ఎస్ అసెంబ్లీలో ఎందుకు గట్టిగా నిలదీయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీల వైఖరి కారణంగా ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్ముకుంటూ ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఇదే విధానం కొనసాగితే తెలంగాణ శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ తరహాలో ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఆర్థిక పరిస్థితులపై అక్కడి నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు బ్లాక్ టీషర్టులు ధరించి నిరసన తెలిపిన అంశాన్ని కూడా బండి సంజయ్ ప్రస్తావించారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు బ్లాక్ టీషర్టులు ధరించి వచ్చిన సందర్భంలో వారిని సస్పెండ్ చేయలేదని గుర్తు చేశారు. అయితే తెలంగాణ అసెంబ్లీలో నల్ల టీషర్టులతో వచ్చిన బీఆర్ఎస్ నేతలపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక విధానం, తెలంగాణలో మరో విధానం ఉన్నట్లుగా కనిపిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో జరిగిన తప్పులపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ గతంలో చెప్పిందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఎందుకు



చర్యలు తీసుకోలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకుని జైలుకు ఎందుకు పంపడం లేదని నిలదీశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు అవినీతి అనే నాణేనికి బొమ్మా బొరుసుల్లా మారాయని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల సమయాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించకుండా రాజకీయ విమర్శలతో వృథా చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని గతంలో చెప్పిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పుడు వెనక్కి తగ్గాయని బండి సంజయ్ ఆరోపించారు. మజ్లిస్ పార్టీకి భయపడే ఈ రెండు పార్టీలు తెలంగాణ పోరాట చరిత్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రామస్థాయి వరకు తెలంగాణ విమోచన దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో భాగంగా చేర్చేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## అంతర్జాతీయ ఒత్తిడికి తలొగ్గిన పాక్..

### మసూద్ అజార్‌ను మోస్ట్ వాంటెడ్‌గా ప్రకటన

### అజార్‌పై 70 లక్షల రివార్డ్ పెంచిన పాకిస్థాన్

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): ఉగ్రవాద నిరోధక చర్యల విషయంలో అంతర్జాతీయ ఒత్తిడి ఎదుర్కొంటున్న పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో అనేక రక్తపాత దాడులకు పాల్పడిన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ సమాచారం అందించిన వారికి ఇచ్చే రివార్డును 70 లక్షల పాకిస్థానీ రూపాయిలకు (భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ. 24.09 లక్షలు) పెంచుతున్నట్లు ప్రకటించింది. పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎఫ్ఐఏ) తన 2026 నాటి 'రెడ్ బుక్ ఆఫ్ మోస్ట్ వాంటెడ్ హై ప్రొఫైల్ టెర్రరిస్ట్స్' జాబితాలో మసూద్ అజార్ పేరును చేర్చడంతో పాటు ఈ భారీ బహుమతిని ఖరారు చేసింది. మసూద్ అజార్ తమ భూభాగంలో లేదని, ఆయన అఫ్గానిస్థాన్‌కు పారిపోయాడని ఇస్లామాబాద్ ఇన్ని రోజులూ అంతర్జాతీయ సమాజం వద్ద వాదిస్తూ వచ్చింది. అయితే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) రాబోయే అక్టోబర్ 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పారిస్‌లో ప్లీనరీ సమావేశాన్ని నిర్వహించనుంది.

ఉగ్రవాదానికి నిధుల పంపిణీ, మనీ లాండరింగ్ నిరోధక చర్యలపై దేశాల పనితీరును సమీక్షించే ఈ సమావేశం వేళ.. మళ్లీ 'గ్రే లిస్ట్' ప్రమాదం ముంచుకొస్తుందన్న భయంతోనే పాక్ తన అధికారిక రికార్డుల్లో అజార్ పేరును మోస్ట్ వాంటెడ్‌గా చేర్చి పారితోషికం పెంచినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. 58 ఏళ్ల వయసు కల్గిన మసూద్ అజార్ నేతృత్వంలోని జైషే మహమ్మద్ సంస్థ పాకిస్థాన్‌లోని బహావల్‌పూర్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తూ భారత గడ్డపై అత్యంత దారుణమైన ఉగ్ర దాడులకు ఒడిగట్టింది. 2001 పార్లమెంట్ దాడి, 2008 ముంబై ఉగ్రదాడులు, 2016 పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్ దాడి, 2019 పుల్వామా దాడి వెనుక మసూద్ హస్తం ఉంది. 2025 నవంబర్ 10వ తేదీన ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన దర్యాప్తులోనూ మసూద్ అజార్ పేరు మళ్లీ వెలుగులోకి వచ్చింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఇప్పటికే ఇతడిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఎన్నిసార్లైనా విత్ డ్రా చేసుకోవచ్చు..!

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): ఉద్యోగం చేస్తున్న దాదాపు అందరికి పీఎఫ్ ఖాతా ఉంటుంది. ఈ ఖాతాలోకి నెలకు కొంత జమ చేస్తుంటారు. ఉద్యోగి ఖాతా నుంచి 50 శాతం, యాజమాన్యం 50 శాతం చందా చెల్లిస్తోంది. వీటికి కేంద్ర ప్రభుత్వం వడ్డీ కూడా చెల్లిస్తోంది. పీఎఫ్ ఖాతాదారులకు 8.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఉద్యోగులు ఏళ్ల తరబడి పీఎఫ్ సొమ్మును జమ చేస్తుంటారు. అయితే మధ్యలో ఆర్థిక అవసరాలు వస్తుంటాయి. అందుకే ఈపీఎఫ్ఓ మధ్యలో పాక్షికంగా డబ్బులు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించింది. అయితే ఎప్పుడు పడితే అప్పుడు డబ్బులు డ్రా చేయడానికి కుదరాదు. అత్యవస సమయాల్లోనే డబ్బులు డ్రా చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అప్పట్లో విత్ డ్రా చేసుకోడానికి చాలా ఇబ్బంది ఉండేది. ఉద్యోగుల భవిష్యనిధి నుంచి ఉపసంహరణలను ఈపీఎఫ్‌వో మరింత సులభతరం చేసింది. ఇకపై చందాదారుడు తమ వైద్య అవసరాల కోసం నిబంధనలను అనుసరించి ఎన్నిసార్లయినా నగదు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఇచ్చింది. ఈ మేరకు ఈపీఎఫ్ అడ్వాన్స్‌కు సంబంధించి కొత్త నిబంధనలను ఈపీఎఫ్‌వో ప్రకటించింది. ఉద్యోగులు, కార్మికుల వ్యక్తిగత ఈపీఎఫ్ నిధిలో కనీసం 25% నిల్వ ఉంచి మిగిలిన మొత్తాన్ని మాత్రమే ఉపసంహరించుకునేలా ఇప్పటికే సీబీటీ ఆమోదం తెలిపింది. ఈపీఎఫ్ చందాదారులు 12 నెలలు దాటిన తర్వాత తమ ఈపీఎఫ్ బ్యాలెన్స్ నుంచి 75శాతం వరకు నిధులను ఉపసంహరించుకునేందుకు అవకాశం ఉంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967